ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్
STATE VISION

గురువారం 26-03-2026 పేజీలు : 16

# విద్యారంగ బలోపేతంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



బెల్లంపల్లి మార్చి 25 విజన్ ఆంధ్ర : విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం కాసిపేట మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు తరగతి గదులు, భోజనశాల నిర్మాణ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్‌తో కలిసి పరిశీలించారు.

13 పేజీలో...

# సుక్మాలో విద్యా విప్లవం

- తుపాకీ చప్పుడును మరిపించిన అక్షర నాదం
- మావోయిస్టుల భయం వీడి స్కూల్ బాటలి
- ఇకపై గన్నులు కాదు పెన్నులు
- మూతపడ్డ బడులు ఇకపై
- మోగుతున్న బడి గంటలు



చర్ల, మార్చి 24 (విజన్ ఆంధ్ర): చతిస్గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లా ఒకప్పుడు మావోయిజం కోరల్లో చిక్కి, మారణహోమానికి చిరునామాగా మారిన ఛత్తీస్‌గఢ్‌లోని మారుమూల ప్రాంతాలు ఇప్పుడు అక్షర వెలుగులతో మెరిసిపోతున్నాయి, దశాబ్దాల చీకటిని చీల్చుకుంటూ విద్యా వ్యవస్థ మళ్లీ చిగురిస్తోంది. మావోయిస్టు భీభత్సం, సల్వా జుడూమ్ ఉద్యమ సెగలతో మూతపడిన వందలాది పాఠశాలలు నేడు చిన్నారుల కేరింతలతో కళకళలాడుతున్నాయి.

10 పేజీలో...

## హుజూర్ నగర్ ఎంఈఓ కార్యాలయం:

# అధికారుల జాడ ఏదీ.. ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చే గతీ!

3 పేజీలో...

## 'విజన్ ఆంధ్ర' అక్షరాయుధానికి

# దిగొచ్చిన అధికారులు

- జంగంపడిగా స్కూల్ కష్టాలకు మోక్షం!
- "అక్షరం సాక్షిగా... అన్యాయం"
- కథనంతో కదిలిన అధికార యంత్రాంగం.
- క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎంపీడీవో ఏ. జానయ్య.
- ఐదు తరగతులకు ఒకే గది.. విద్యార్థుల గోసకు త్వరలోనే పరిష్కారం.



అక్షరాల సాక్షిగా.. అన్యాయం! ఒక్క గదిలోనే ఐదు తరగతులు!

విజన్ ఆంధ్ర

రిపోర్ట్ సయ్యద్

13 పేజీలో...

# గాజులరామారం సర్కిల్‌లో 'సేఫ్ రోడ్స్' దిశగా అడుగులు

**99 రోజుల ప్రజా పాలనలో 20వ రోజు కార్యక్రమం విజయవంతం**

**-- రహదారి భద్రత, శుభ్రతపై ప్రత్యేక దృష్టి**

5 పేజీలో...

# డీసీసీ ప్రధాన కార్యదర్శి గా దొడ్ల రవీందర్ రెడ్డి...



బోధన్, మార్చి25 (విజన్ ఆంధ్ర) : డీసీసీ నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా దొడ్ల రవీందర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నివాసంలో ఆయన ను రవీందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పదవి బాధ్యతలు అప్పజెప్పినందుకు గాను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు

13 పేజీలో...

## అంగన్వాడి కేంద్రానికి ఉపకరణాలు బహుకరణ

**- మిత్ర హోలిస్టిక్స్ హెల్త్ సొసైటీ చైర్మన్ లక్ష్మీరెడ్డి**

చిలుకూరు మార్చి 25( విజన్ ఆంధ్ర ) చిలుకూరు మండల కేంద్రంలో గల నాల్గవ అంగ న్వాడీ కేంద్రానికి ఎస్బిఐ పాన్ ఇండియా సి ఎస్ ఆర్ కార్యక్రమంలో భాగంగా ఎస్బిఐ ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు అవసరమైన ఉపకరణములు ఎల్ఈడి టివి ,రైస్ కుక్కర్, వాటర్ ఫిల్టర్, స్టెయిన్లెస్ స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, కప్పులు, పిల్లలకు సంబంధించిన పలకలు పుస్తకాలు పెన్సిళ్లు, ప్లేట్లు, గ్లాసులు,వాటర్ బాటిళ్ళు, తదితర సామాగ్రిని అంగన్వాడి కేంద్రానికి అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ లక్ష్మీరెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల విద్య,పోషణ అభివృద్ధికి ఉపకరణాలు ఎంతో ఉపయోగపడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ బేతవోలు శాఖ మేనేజర్ లాల్ సింగ్,గ్రామ సర్పంచ్ కొల్లు పుల్లమ్మ,ఐసిడిఎస్ విశ్రాంత




సిడిపిఓ వెంకటలక్ష్మి, ప్రస్తుత సిడిపిఓ శ్రీ లిఖిత, సూపర్వైజర్ సునీత, నాలుగవ కేంద్రం అంగన్వాడీ టీచర్ సిరికొండ కవిత, ఆయా పుల్లమ్మ, పిల్లల తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలపల్లిలో సి.సి. రోడ్ల పండుగ



**- స్పీకర్ ప్రసాద్ కుమార్ కృషితో అభివృద్ధికి బాటలు**

**- రూ. 15 లక్షల నిధులతో నూతన సీసీ రోడ్డు ప్రారంభం**

**- హర్షం వ్యక్తం చేస్తున్న కాలనీ వాసులు**

?మర్పల్లి, మార్చ్ 25 (విజన్ ఆంధ్ర)వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలోని తుమ్మలపల్లి గ్రామ పరిధిలోని 7వ వార్డు ఎస్సీ కాలనీలో అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయి. తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యేకంగా కేటాయించిన రూ. 15 లక్షల నిధులతో నిర్మించిన నూతన సి.సి. రోడ్డును బుధవారం ఉప సర్పంచ్ సురేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మన్నె పాండు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు కలిసి ఘనంగా ప్రారంభించారు.

చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కాలనీ రోడ్డు సమస్యను స్పీకర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన తక్షణమే స్పందించి నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఉప సర్పంచ్ సురేష్, మన్నే పాండు మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి పల్లెను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు పనిచేస్తున్నారని కొనియాడారు. అభివృద్ధి పనుల్లో రాజీ పడకుండా కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు.దశాబ్దాలుగా ఉన్న రోడ్డు సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. స్పీకర్ ప్రసాద్ కుమార్ కృతజ్ఞతలు తెలుపుతూ కాలనీ అంతటా సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వార్డు సభ్యులు, పార్టీ కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భారత పార్లమెంట్ లోక్ సభ వ్యాలిడేషన్ యాక్ట్ కు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన...



**విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి...**

విజన్ ఆంధ్ర :సదాశివపేట : ప్రభుత్వ పెన్షనర్ దారులకు మార్చ్ 25.3.2025 దుర్దినమని సదాశివపేట విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నిమ్మాయిల మల్లేశంఆధ్వర్యంలో బుధవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన ర్యాలీగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం వరకు వెళ్లి డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలోని పింఛన్ దారులకు 25 మార్చ్ 2025 దుర్దినమని ఈ వ్యాలిడేషన్ కు వ్యతిరేకంగా మన రాష్ట్ర సంఘం పిలుపుమేరకు నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. భారత పార్లమెంట్ లోక సభలో వ్యాలిడేషన్ యాక్ట్ ను ఆమోదించిన ఆ చట్ట ప్రకారం01.01.2026 కంటే పదవి విరమణ వారిని01.01.2026 తరువాత రిటైర్డ్ అయిన వారికి వేరువేరుగా విభజించి రాబోయేవేతన సవరణ సంఘం సిఫారసుల వలననష్టం జరుగుతుందని. పెన్షనర్లను వీడే దియోద్దని ఉద్దేశంతోనే రాష్ట్ర సంఘం పిలుపుమేరకు అధికారులకు వినతి పత్రం అంద చేయడం జరిగింది. ఇట్టి వినతిని తాసిల్దార్ ద్వారా దేశ ప్రధాని చేరవేయడం కొరకు ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యదర్శి తుక్కుడే దాస్. కోశాధికారి చీల విశ్వనాథం. జిల్లా సంయుక్త కార్యదర్శి టి శ్రీనివాస్ యాదవ్. అసోసియేట్ అధ్యక్షులు బుచ్చప్ప. ఉపాధ్యక్షులు సత్యనారాయణ చిప్టి. నిర్మల. సంయుక్త కార్యదర్శి భీమ్రావు. కార్యనిర్వాక కార్యదర్శి మల్లేశం. ప్రచార కార్యదర్శి వారాధి కాశీనాథ్. జిల్లా కౌన్సిల్ సభ్యులు. చిగుర్తి అంబయ్య. అంబటి విశ్వనాథం. పట్లూరి వీరప్ప. ముఖ్య సలహాదారుడు బోడపల్లి శంకరప్ప. చింత జనార్ధన్. పెంటయ్య తదితర పింఛన్లు పాల్గొన్నారు.

# సింగరేణి క్వార్టర్లలో చల్లని ఏసీ దందా...!



**- పట్టించుకోని ఎస్టేట్ విభాగం..యధేచ్ఛగా నిబంధనల ఉల్లంఘన!**

మందమర్రి,మార్చి 25(విజన్ ఆంధ్ర) సింగరేణి సంస్థలో నిబంధనలు కేవలం సామాన్య కార్మికులకేనా? అనుమతి లేనిదే ఏసీ అమర్చకూడదన్న నిబంధనలు తుంగలో తొక్కుతున్నా అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారు?. క్వార్టర్లలో తిష్ట వేసి ఉన్న ప్రైవేటు వ్యక్తులకు ఏసీలు వాడుకునే వెసులుబాటు ఎవరిచ్చారు?.మండల కేంద్రం రామకృష్ణాపూర్ పట్టణ సింగరేణి కాలనీల్లో చర్చనీయాంశంగా మారింది.రామకృష్ణాపూర్ పట్టణం గంగకాలని గీతామందిర్ సమీప సింగరేణి క్వార్టర్ ఒక ప్రైవేటు ఉద్యోగి తను ఉంటున్న క్వార్టర్‌లో ఏసీ అమర్చుకోవడంతో స్థానిక సింగరేణి కాలనీల్లో చర్చనీయాంశంగా మారింది. సింగరేణిలో ఉద్యోగం చేస్తూ ఏసీ అమర్చుకోవడానికి అనుమతి కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటే,క్వార్టర్లను అక్రమంగా ఆక్రమించి అనధికారికంగా నివసిస్తున్న వారు మాత్రం యధేచ్ఛగా ఏసీలు వాడుతున్నారని స్థానికులు వాపోతున్నారు.

**మామూళ్ల మత్తులో యంత్రాంగం?**

ఏసీల తనిఖీలు నిర్వహించాల్సిన ఎలక్ట్రికల్, సివిల్ విభాగాలు ఈ అక్రమాలను చూసిచూడనట్లు వదిలేస్తున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

?కొందరు అనధికార వ్యక్తులు స్థానిక నాయకుల అండతో అధికారులను ప్రభావితం చేస్తున్నట్లు సమాచారం.ఈ అనధికార ఏసీల వల్ల విద్యుత్ వినియోగం పెరిగి, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం, విద్యుత్ అంతరాయం కలగడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని కాలివాసులు మండిపడుతున్నారు.ఒక సింగరేణి ఉద్యోగి ఏసీ అమర్చుకోవడానికి ఎస్టేట్ అధికారులకు దరఖాస్తు చేసుకొని తగిన విద్యుత్ సరఫరా ఉందా లేదా తనిఖీ చేసి అనుమతులు ఇచ్చేవారని ప్రస్తుతం అధికారులు మామూళ్ల మత్తులో వ్యవహరిస్తున్న తీరును స్థానికులు మండిపడుతున్నారు.

చూసి చూడనట్టుగా ఎస్టేట్ విభాగం క్వార్టర్లలో ఎవరు ఉంటున్నారు? వారు ఏయే పరికరాలు వాడుతున్నారు అనేది పర్యవేక్షించాల్సిన బాధ్యత అధికారులదే.అంతా మాకు తెలుసు, కానీ ఏమీ చేయలేం అన్నట్టుగా అధికారుల ధోరణి ఉందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తే తప్ప ఈ అక్రమ ఏసీల బాగోతం బయటపడదని నిజాయితీగా ఉండే ఉద్యోగికి నోటీసులు ఇచ్చే అధికారులు..,ప్రవేటు వ్యక్తుల వద్ద మామూళ్లు పుచ్చుకుని మౌనం వహిస్తున్నారా? స్థానికంగా బాహాటంగానే చర్చించుకుంటున్నారు.ఈ ఏసీ దందాపై యాజమాన్యం స్పందిస్తుందా ఎప్పటిలాగానే చూసి చూడనట్టు వ్యవహరిస్తుందా వేచి చూడాల్సిందే!.



## జహీరాబాద్‌లో మహీంద్రా సిబ్బంది స్వచ్ఛ భారత్ కార్యక్రమం

జహీరాబాద్ మార్చి 25 (విజన్ ఆంధ్ర): మహీంద్రా అండ్ మహీంద్రా ట్రాక్టర్ ప్లాంట్ హెడ్ వి. సీతారామయ్య ఆదేశాల మేరకు ప్లాంట్ సిబ్బంది బుధవారం జహీరాబాద్ రైల్వే స్టేషన్‌లో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫారం, రైల్వే ట్రాక్‌లు మరియు పరిసర ప్రాంతాలను శుభ్రపరిచి పరిశుభ్రతకు తమ వంతు కృషి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందిని రైల్వే స్టేషన్ మేనేజర్ మాధవ కృష్ణ అభినందిస్తూ, మహీంద్రా యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి స్వచ్ఛతా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మహీంద్రా ట్రాక్టర్ ప్లాంట్ ప్రతినిధులు సునీల్, జలంధర్‌తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఒంటిమిట్టలో భక్తి వాతావరణంలో హరిద్రా ఘటనం - శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి శుభారంభం

ఒంటిమిట్ట, మార్చి 25 (విజన్ ఆంధ్ర) కడప జిల్లా ఒంటిమిట్టలోని ప్రసిద్ధ ప్రాచీన ఆలయం శ్రీ కోదండ రామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం పవిత్రమైన హరిద్ర ఘటనంలో కార్యక్రమంతో ప్రారంభమయ్యాయి.

ఈ కార్యక్రమం బ్రహ్మోత్సవాలు మరియు శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాలకు శ్రీకారం చుట్టే తొలి ఆచారంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా భక్తులు, శ్రీవారి సేవకులు,టీటీడీ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని పసుపు కొమ్ములను దంచే పవిత్ర కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

ప్రాధాన్యం :

హరిద్ర ఘటనంలో సిద్ధం చేసిన తాజా పసుపును స్వామివారికి నిర్వహించే స్నపన తిరుమంజనం కార్యక్రమంలో ఉపయోగిస్తారు.అలాగే శ్రీ సీతారాముల కల్యాణోత్సవానికి అవసరమైన తలంబ్రాలు సిద్ధం చేయడానికి కూడా దీనిని వినియోగిస్తారు.

కార్యక్రమం విధానం :

ముందుగా పసుపు కొమ్ములు ఇతర పరికరాలను గర్భాలయంలో ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. అనంతరం మహాలక్ష్మి ఆరాధన చేశారు. శ్రీ సూక్తం పఠనానంతరం హరిద్ర ఘటనం నిర్వహించారు. పసుపు నూరిన తరువాత సమర్పణ చేసి తాంబూలం అందజేయడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో శ్రీమతి ఎ. ప్రశాంతి, డీఈ (ఎలక్ట్రికల్) శ్రీమతి సరస్వతి, పీఆర్ఓ ఎఫ్ఏసీ కుమారి నీలిమ, సూపరింటెండెంట్ శ్రీ హనుమంతయ్య, ఆలయ ఇన్స్పెక్టర్ శ్రీ నవీన్, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ సమైక్య భవన నిర్మాణానికి భూమి పూజ



గంభీరావుపేట మార్చి 25 (విజన్ ఆంధ్ర) మండల కేంద్రంలోని ఒకటో వార్డులో గ్రామ సమైక్య సంఘం భవన నిర్మాణానికిగ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ , మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తోపాటు పాలకవర్గ సభ్యులు మరియు మహిళా సంఘ సభ్యులు పాల్గొని బుధవారం రోజున గ్రామ సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లు గారి పద్మ మాట్లాడుతూ, భవనానికి సహకరించిన ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామ సమైక్య సంఘాలను త్వరలో పూర్తిచేసి అందుబాటులోకి తెచ్చి సంఘ భవనాలలో కూర్చొని మాట్లాడుకునే విధంగా త్వరలోనే పూర్తి చేపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలోఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్, జిల్లా సమైక్య అధ్యక్షురాలు భాగ్య. వివో ఏ లు సంతోష, పద్మ, సంధ్య, వార్డు సభ్యులు ఈరవేణినరేష్, గ్యార దేవరాజు, అక్క పల్లి లత, ఏపిఎం జయసుధ, అక్కపల్లి బాలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోటిలింగం, లక్కిరెడ్డి లతా రెడ్డి, లతోపాటు పలువురు అధికారులు గ్రామ సమైక్య మహిళలు. పాల్గొన్నారు.

# మహిళా కౌన్సిలర్ల పేర్లలో భర్తల పేర్లు...

## మెట్‌పల్లి మున్సిపాలిటీలో నిబంధనల ఉల్లంఘనపై ఆరోపణలు

మెట్‌పల్లి మార్చి 25 (విజన్ ఆంధ్ర): మెట్‌పల్లి మున్సిపాలిటీలో శానిటేషన్ విభాగానికి చెందిన ఓ ఇన్‌స్పెక్టర్‌పై తాజా వివాదం నెలకొంది. అధికారిక కార్యక్రమాల నివేదికల్లో మహిళా కౌన్సిలర్ల పేర్ల స్థానంలో వారి భర్తల పేర్లను కూడా చేర్చుతూ తప్పుడు సమాచారం ఇస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మున్సిపల్ నిబంధనల ప్రకారం, ఎన్నికైన మహిళా కౌన్సిలర్ల పేర్లను అధికారిక రికార్డుల్లో స్వతంత్రంగా నమోదు చేయాలి. అయితే, మెట్‌పల్లి మున్సిపాలిటీలో జరుగుతున్న కార్యక్రమాల వివరాల్లో మహిళా ప్రజాప్రతినిధుల పేర్లకు బదులుగా వారి భర్తల పేర్లను జోడించడం గమనార్హం. ఇది నిబంధనలకు విరుద్ధమే కాకుండా, మహిళా ప్రజాప్రతినిధుల గౌరవాన్ని దెబ్బతీసే చర్యగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే, పాత్రికేయులకు అందిస్తున్న సమాచారంలో కూడా ఇదే విధమైన తప్పులు చోటుచేసుకుంటున్నాయని స్థానిక మీడియా వర్గాలు పేర్కొంటున్నాయి. ఒకవేళ కార్యక్రమాల్లో మహిళా కౌన్సిలర్ల భర్తలు పాల్గొంటే, వారి హోదాను స్పష్టంగా ప్రస్తావించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, కౌన్సిలర్‌గా చూపించడం తప్పుదారి పట్టించే చర్యగా భావిస్తున్నారు.

ఈ అంశంపై మున్సిపల్ చైర్మన్, కమిషనర్ స్పందించకపోవడం మరింత చర్చనీయాంశంగా మారింది. నిబంధనల ఉల్లంఘన జరుగుతున్నా సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు దారితీస్తోంది.



మహిళా ప్రజాప్రతినిధుల హక్కులను కాపాడే దిశగా వెంటనే చర్యలు తీసుకోవాలని, అధికారిక రికార్డుల్లో పారదర్శకత పాటించాలని ప్రజలు, మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. సంబంధిత శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌పై విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**మహిళా ప్రతినిధుల గౌరవం కాపాడేది ఎవరు?**

**నిబంధనల ఉల్లంఘనపై చర్యలు ఎప్పుడు?**

ఇప్పటికైనా మెట్‌పల్లి మున్సిపాలిటీ అధికారులు స్పందించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## కాంటిజెంట్ వర్కర్ల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి



స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 25, (విజన్ ఆంధ్ర) : వైద్య ఆరోగ్య శాఖలో కాంటిజెంట్ వర్కర్లకు ఏడాది పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ వైద్య ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్నాటి సాయిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్ బేగంపేటలోని మహాత్మ జ్యోతిబాపూలే ప్రజాభవన్ లో అధికారులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం సాయిరెడ్డి మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో 25 సంవత్సరాల నుండి వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రూ 5200 ల స్వల్ప వేతనంతో కాంటిజెంట్ వర్కర్లుగా పని చేస్తున్నారని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నిరంతరం అన్ని పనులు నిర్వర్తిస్తున్నా సంవత్సరం నుండి వేతనాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కంటిన్యూషన్ ఆర్డర్ వస్తేనే వేతనాలు ఇచ్చే అవకాశం ఉందని అధికారులు అంటున్నారని తెలిపారు. ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉన్న కాంటిజెంట్ వర్కర్ల వేతన ఫైలు పరిష్కరించి వెంటనే చెల్లించి తగిన న్యాయం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజశేఖర్, హరి ప్రసాద్, మల్లయ్య, శ్రీనివాస్, సతీష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ ఎంఈఓ కార్యాలయం:

# అధికారుల జాడ ఏదీ.. ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చే గతీ!



హుజూర్ నగర్, మార్చి 26(విజన్ ఆంధ్ర): ప్రభుత్వ కార్యాలయాలు ప్రజల సమస్యలు తీర్చడానికి ఉండాలి. కానీ హుజూర్ నగర్ మండల విద్యాశాఖ అధికారి (ఎం.ఈ.ఓ) కార్యాలయం తీరు అందుకు విరుద్ధంగా ఉంది. ఎన్ఎస్పీ క్యాంప్ పరిధిలో ఉన్న ఈ ఆఫీసులో అధికారుల జాడ లేక, కేవలం ఖాళీ కుర్చీలు మాత్రమే దర్శనమిస్తుండటంతో స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అటెండర్లే దిక్కు.. అధికారుల పత్తా లేరు!**

కార్యాలయానికి ఏ పని మీద వెళ్లినా అధికారులు సీట్లలో ఉండటం లేదని బాధితులు వాపోతున్నారు. ఆఫీసు మొత్తం మీద కేవలం ఒక అటెండర్, డెప్యుటేషన్ మీద ఉన్న మరో సిబ్బంది తప్ప మరెవరూ కనిపించని పరిస్థితి నెలకొంది. "ప్రభుత్వం జీతాలు ఇస్తుంది విధి నిర్వహణలో ఉండే ఉద్యోగులకా లేక ఖాళీ కుర్చీలకా?" అని స్థానికులు నిలదీస్తున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఈ దుస్థితి దాపురించిందని విమర్శలు వస్తున్నాయి.

**ప్రైవేట్ పాఠశాలల ఇష్టారాజ్యం.. మౌనంగా ఎంఈఓ కార్యాలయం!**

ఒకవైపు కార్యాలయం ఇలా ఉంటే, మరోవైపు పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలను తుంగలో తొక్కుతున్నాయి. విద్యా సంవత్సరం పూర్తి కాకముందే, జూన్‌లో ప్రారంభం కావాల్సిన వచ్చే ఏడాది పాఠ్యపుస్తకాల అమ్మకాలను ఇప్పుడే మొదలుపెట్టాయి. ఈ దోపిడీని



అరికట్టాల్సిన ఎంఈఓ కార్యాలయం మౌనం వహించడం వెనుక ఉన్న మర్మమేంటని పేరెంట్స్ కమిటీ సభ్యులు ప్రశ్నిస్తున్నారు.

**విచారణ జరపాలి: ప్రజా సంఘాల డిమాండ్**

పుస్తకాల అక్రమ విక్రయాల వెనుక, అధికారుల వరుస గైర్హాజరీ వెనుక లోపాయికారీ ఒప్పందాలు ఉన్నాయా అనే అనుమానాలను ప్రజా సంఘాల నాయకులు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు (డిఈఓ) స్పందించి, హుజూర్ నగర్ ఎంఈఓ కార్యాలయం తీరుపై విచారణ జరపాలని, విధులకు గైర్హాజరయ్యే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# బొడ్రాయి, లింగమయ్య ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల మార్చి 25 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం చిన్నోనిపల్లి ఆర్ అండ ఆర్ సెంటర్ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం, గణపతి, బొడ్రాయి ప్రతిష్ట, లింగమయ్య ప్రతిష్ట మహోత్సవము కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం బొడ్రాయి గణపతి , అంజనేయంస్వామి, ప్రతిష్ట , లింగమయ్య ప్రతిష్టల సందర్భంగా ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకోవడం జరిగినది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో బడి, గుడి తప్పనిసరిగా ఉండాలని అన్నారు.గ్రామంలోని రైతులు అభివృద్ధి చెందాలి, పాడి పరిశ్రమ పరంగా అన్ని రంగాలలో గ్రామం అభివృద్ధి చెందాలని అన్నారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని మనస్పూర్తిగా స్వామివారిని కోరుకోవడం జరిగినది తెలిపారు. హిందూ ధర్మాన్ని కాపాడాలి,హిందువునని గర్వించు, హిందువుగా జీవించు అని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, సర్పంచులు దేవేందర్, వీరేష్, నాయకులు రామకృష్ణారెడ్డి, రామాంజనేయులు, చంద్రశేఖర్, శివరాం రెడ్డి శివారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, సూర్య గౌడ్, రామకృష్ణ నాయుడు, నర్సింహులు, బసిరెడ్డి శ్రీనివాసులు, జయరాం గౌడ్, నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## డి-82 కేఎల్ఐ కాలువపై కల్వర్టు నిర్మించాలి



వెల్దండ మార్చి 25 (విజన్ ఆంధ్ర) : మండల పరిధిలోని లక్ష్మీపురం రైతులు బుధవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి వెల్దండ గ్రామ పంచాయతీ సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో కేఎల్ఐ కాలువపై కల్వర్టు నిర్మాణానికి వినతి పత్రం అందించారు. అనంతరం సర్పంచి మాట్లాడుతూ కాలువ పై వంతెన నిర్మాణానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎమ్మెల్యే చూస్తానని హామీ ఇచ్చారని అన్నారు. కార్యక్రమంలో రైతులు రేవల్లి రంగయ్య, బొక్కల శ్రీనివాస్ , మిరియాల యాదయ్య, కాళ్ల బాలస్వామి, ఏకుల వెంకటేష్ ,బొక్కల లక్ష్మయ్య, జంగిలి బలరాం, జంగిలి రవి,వెంకటేష్ , యాదయ్య, శేఖర్ , శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత అంబలి కేంద్రంపై రాజకీయ ఒత్తిళ్లు సరికాదు

## ప్రయాణికులకు ఉపశమనం కలిగిస్తున్న సేవను అడ్డుకోవద్దు




కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 25 మార్చి 2026: కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని బస్ స్టాండ్ ప్రయాణికుల ప్రాంగణంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత అంబలి కేంద్రం, చలివేంద్రం ప్రయాణికులకు ఎంతో మేలు చేస్తుందని నాయకులు తెలిపారు.

ఈ సందర్భంగా దారమోని గణేష్ మాట్లాడుతూ, ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్న మరియు ఆర్యవైశ్య సంఘం తరఫున ప్రతిరోజు వివిధ పట్టణాలు, పల్లెల నుండి వచ్చే ప్రయాణికులకు ఉచితంగా అంబలి మరియు మంచినీటి సౌకర్యం కల్పించడం వల్ల ఇది ప్రజలకు ఒక ఆసరాగా మారిందన్నారు. అయితే, ఈ సేవా కార్యక్రమాన్ని కొందరు రాజకీయ దురుద్దేశంతో అడ్డుకునే ప్రయత్నం చేయడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ఆర్టీసీ అధికారులపై రాజకీయ నాయకులు ఒత్తిడి తెచ్చి అంబలి కేంద్రాన్ని బస్టాండ్ ప్రాంగణం నుండి తరలించాలని కోరడం సరికాదని విమర్శించారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు గంధం ప్రసాద్, దాచేపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ, అధికారుల నుండి ప్రతిరోజూ ఒత్తిడి రావడం వల్ల సేవా కార్యక్రమం నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రయాణికులకు వేసవి కాలంలో ఉపశమనం కలిగించేందుకు మాత్రమే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఎలాంటి రాజకీయ లేదా వ్యక్తిగత లాభాపేక్షలు లేవని స్పష్టం చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను ప్రోత్సహించాల్సిన స్థానంలో, వాటిని అడ్డుకునేందుకు చట్టపరమైన చర్యలతో బెదిరించడం అన్యాయమని దారమోని గణేష్ ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు గంధం ప్రసాద్, దాచేపల్లి శ్రీనివాసులు, శ్రీధర్, రామస్వామి, పూరి రమేష్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు దారమోని గణేష్, కృష్ణ, కంఠం రవి, గుండ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల కార్యాలయాన్ని ప్రారంభించిన సర్పంచ్ రాజు...



విజన్ ఆంధ్ర ( శంకరపట్నం మార్చ్ 25) నూతన పాఠశాల ఏర్పాటు కోసం కార్యాలయాన్ని బుధవారం గ్రామ సర్పంచ్ పూదరి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజు మాట్లాడారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో తేజస్విని స్కూల్ నూతనంగా ప్రారంభించడం జరుగుతుందని, మండలంలోని అన్ని గ్రామాల్లోని విద్యార్థుల తల్లిదండ్రులు తేజస్విని పాఠశాలలో తమ పిల్లలను చేర్పించి ఉన్నత విద్యకు బంగారు బాటలు వేసుకోవాలని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలను సర్పంచ్ రాజు కోరారు. ఈ కార్యక్రమంలో గద్దపాక గ్రామ సర్పంచ్ కొయ్యడ పరుశరములు యాదవ్ ,పాఠశాల చైర్మన్ కృష్ణమూర్తి, డైరెక్టర్ శ్రీనివాస్, టి ఎస్ ఆర్ స్కూల్ అధినేత గౌరిశెట్టి జగన్మోహన్, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల ప్రజలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీధర్ సేవలు పలువురికి ఆదర్శం..

### ఉప సర్పంచ్ విజయ్ కుమార్...



విజన్ ఆంధ్ర (శంకరపట్నం మార్చి 25) : రోడ్డు ప్రమాదంలో చిన్నారి మృతి చెందగా సమాచారం తెలుసుకున్న శ్రీధర్ అనే యువకుడు బాధిత కుటుంబానికి అండగా నిలిచి పలువురికి ఆదర్శంగా నిలిచాడని కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం, కేశవపట్నం గ్రామ ఉపసర్పంచ్ ఆకు బత్తిని విజయ్ కుమార్ శ్రీధర్ సేవలను బుధవారం కొనియాడారు. కేశవపట్నం గ్రామంలో గత 30 ఏళ్ల నుండి మహారాష్ట్రకు చెందిన చవను శ్రావణ్ పంచ పూల కుటుంబం అంబేద్కర్ చౌరస్తాలో జాతీయ రహదారి పక్కన ముద్ద కమ్మరి సామాజిక వర్గానికి చెందిన, కుటుంబం ఇనుప సామానులతో రైతులకు కావలసిన వ్యవసాయ పనిముట్లను తయారు చేస్తూ కేశవపట్నంలోనే స్థిరపడ్డారని, శ్రావణ్ పంచ పూలకు నలుగురు కుమార్తెలు చిన్న కుమార్తె నిత్య ఇటీవల జాతీయ రహదారి దాటుతుండగా ఓ లారీ ఢీకొనడంతో నిత్య అక్కడికక్కడే మృతి చెందిన ఘటన చోటుచేసుకుందని, సమాచారం తెలుసుకున్న అంబాలాపూర్ గ్రామ నివాసి వెంకటేశ్వర మోడ్రన్ రైస్ మిల్ యజమాని ఆడెపు శ్రీధర్ తన వంతు సహాయముగా బాధిత కుటుంబానికి, 50 కిలోల బియ్యం వెయ్యి రూపాయల నగదును అందించి మానవత్వాన్ని చాటుకోవడంతో పలువురికి ఆదర్శంగా నిలిచారని ఉపసర్పంచ్ విజయ్ కుమార్ శ్రీధర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీ స్టాల్ రాజు ట్రాఫిక్ తదితరులు ఉన్నారు.

## బైక్ సర్వీసింగ్ సెంటర్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



నకిరేకల్ మార్చి 25(విజన్ ఆంధ్ర ):నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో తిప్పర్తి రోడ్డు వెంబడి నూతనంగా ఏర్పాటు చేసిన అన్విక బైక్ మెకానిక్ ఙ సర్వీసింగ్ సెంటర్ ను మున్సిపల్ చైర్ పర్సన్ చౌగోని రజిత శ్రీనివాస్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి లింగాల వెంకన్న మరియు కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొండ వెంకన్న మరియు కార్మిక సంఘాల నాయకులు శిగ శ్రీను చెన్న చంద్రశేఖర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి...

### సర్పంచ్ శ్రీలత రమేష్...



ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పశువుల పెంపకం దారులకు గ్రామ సర్పంచ్ అగ్గని శ్రీలత రమేష్ సూచించారు. బుధవారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం కరీంపేట గ్రామంలో మొలంగూర్ పశు వైద్యశాల వైద్య అధికారి వి మాధవరావు ఆధ్వర్యంలో గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పశువులకు గాలికుంటు నివారణ టీకాలు ఉచితంగా వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీలత రమేష్ ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని పశువుల పెంపకం దారులు రైతులు సద్వినియోగం చేసుకొని పశువుల పెంపకం చేపట్టి ఆర్థిక ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అమర్ ఖాన్ సాయి కిరణ్ అజహార్ సందీప్ గోపాల మిత్రులు సంపత్ మండయ్య శ్రీనివాస్ పాడి రైతులు, రైతులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం స పక్కదారి పడుతున్న గ్యాస్



బూర్గంపాడు మండల ప్రతినిధి 25 మార్చి (విజన్ ఆంధ్ర ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం స పక్కదారి పడుతున్న గ్యాస్ సారపాక శ్రీ సాయి గ్యాస్ ఏజెన్సీలో గ్యాస్ సిలిండర్లను పక్కదారి పట్టిస్తున్న నిర్వాహకులు. గ్యాస్ బండలను తీసుకొని వెళ్లి అధిక రేట్లకు విక్రయిస్తున్నట్టు ఆరోపణలు తెలంగాణ స్థానికులకు గ్యాస్ లేకపోయినా ఆంధ్ర కస్టమర్లకు కూడా యాజమాన్యానికి తెలవకుండా గ్యాస్ గోడౌన్ లో విధులు నిర్వహిస్తున్న ఓ వ్యక్తి తన ఇష్టానుసారంగా గుట్టు చప్పుడు కాకుండా గ్యాస్ బండలను బయటకు తరలిస్తున్నట్టు స్థానికులు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు.

## మల్యాలలో మహిళా సమాఖ్య భవనానికి ఘనంగా భూమి పూజ



మల్యాల, మార్చి 25 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): మల్యాల మండల కేంద్రంలోని వాణి విద్యాలయం ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాల స్థలంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి బుధవారం ఘనంగా భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బొట్ల జయ మరియు ఎంపీడీవో స్వాతి పాల్గొని శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు పూర్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో మహిళా సంఘాలకు ఇప్పటి వరకు సరైన భవన వసతి లేకపోవడంతో సమావేశాలు నిర్వహించుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, వారు ఆత్మగౌరవంతో జీవించడానికి ఈ నూతన భవనం ఎంతో దోహదపడుతుందని ఆకాంక్షించారు. ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, త్వరలోనే భవన నిర్మాణాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వినయ్, ఈవో, వార్డు సభ్యులు మరియు మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బైక్ సర్వీసింగ్ సెంటర్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



నకిరేకల్ మార్చి 25(విజన్ ఆంధ్ర ) :నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో తిప్పర్తి రోడ్డు వెంబడి నూతనంగా ఏర్పాటు చేసిన అన్విక బైక్ మెకానిక్ ఢ సర్వీసింగ్ సెంటర్ ను మున్సిపల్ చైర్ పర్సన్ చౌగోని రజిత శ్రీనివాస్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి లింగాల వెంకన్న మరియు కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొంద వెంకన్న మరియు కార్మిక సంఘాల నాయకులు శిగ శ్రీను చెన్న చంద్రశేఖర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## కారేపల్లి పిహెచ్ సికి ఎస్బిఐ సీఎస్ఆర్ ఫర్నిచర్ వితరణ

కారేపల్లి,మార్చి 24(విజన్ ఆంధ్ర) : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఫాన్ ఇండియా(ఎస్బిఐ) పీహెచ్చీఎస్ హైదరాబాద్ శాఖ తన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్)కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా కారేపల్లిలో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బుధవారం విరాళంగా రూ.2లక్షల విలువైన ఫర్నిచర్ ను అందించింది. మిత్ర హోలిస్టిక్ హెల్త్ సొసైటీ చైర్మన్ లక్ష్మి స్థానిక ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ రవీంద్ర నాయక్ తో కలిసి మండల వైద్యాధికారి భూక్య సురేష్ నాయక్ కు ఎలక్ట్రానిక్ వాటర్ ఫిల్టర్,కుర్చీలు, టేబుల్,వీల్ చైర్స్ తదితర సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి సురేష్ మాట్లాడుతూ ఎస్బిఐ సామాజిక బాధ్యతలో భాగంగా పలు రకాల ఆరోగ్య సమస్యలపై ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజానీకానికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడం అభినందనీయం అన్నారు.




# ఇంధన కొరత లేదు -- అపోహాలే ఎక్కువ

**- పెట్రోలియం డీలర్స్ స్పష్టం**
**- భయంతో అధిక కొనుగోళ్లు...**
**- తాత్కాలికంగా నిల్వ తగ్గుదల మాత్రమే,**
**ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని విజ్ఞప్తి**

గాజులరామారం, మార్చి 25 (విజన్ ఆంధ్ర): రాష్ట్రంలో ఇంధన కొరత ఉందన్న వార్తలు పూర్తిగా అసత్యమని తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ స్పష్టం చేసింది. ఈ పుకార్ల కారణంగా ప్రజలు అనవసరంగా పెట్రోలు బంకుల వద్ద క్యూలు కడుతూ ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంది. అసోసియేషన్ వివరాల ప్రకారం, హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వంటి ప్రధాన ఆయిల్ సంస్థల వద్ద ప్రస్తుతం తగినంత ఇంధన నిల్వలు ఉన్నాయి. సరఫరా వ్యవస్థ ఎక్కడా ఆగలేదని, సాధారణంగా కొనసాగుతోందని తెలిపింది. అయితే, కొరత ఉందన్న భయంతో ప్రజలు ఒక్కసారిగా అధికంగా కొనుగోలు చేయడం వల్ల సాధారణ స్థాయి కంటే రెండున్నర నుండి మూడు రెట్లు అమ్మకాలు పెరిగాయని వెల్లడించింది. ఈ ఆకస్మిక డిమాండ్ పెరుగుదల కారణంగా కొన్నిచోట్ల బంకుల్లో తాత్కాలికంగా నిల్వ తగ్గిన పరిస్థితి కనిపించవచ్చని, కానీ అది ఇంధన కొరత కాదని స్పష్టం చేసింది. పరిస్థితి పూర్తిగా నియంత్రణలోనే ఉందని భరోసా ఇచ్చింది. అదేవిధంగా, పెట్రోలు లేదా డీజిల్‌ను డబ్బాలు, క్యాన్లలో నిల్వ చేయడం పెట్రోలియం పేలుడు పదార్థాల భద్రతా సంస్థ నిబంధనలకు విరుద్ధమని హెచ్చరించింది. ఇలా నిల్వ చేయడం ప్రమాదకరమై అగ్ని ప్రమాదాలకు దారితీయవచ్చని సూచించింది. ప్రజలు తమ అవసరానికి సరిపడేంత మాత్రమే ఇంధనాన్ని కొనుగోలు చేయాలని, అనవసరంగా నిల్వలు చేసుకోవద్దని అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. తప్పుడు వార్తలను నమ్మకూడదని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరింది. ఇంధనంపై అపోహలు పక్కనబెట్టి, నిజమైన సమాచారంతో ముందుకు సాగాలని నిపుణులు సూచిస్తున్నారు.

# దళిత క్రైస్తవులపై సుప్రీంకోర్టు తీర్పును పునఃసమీక్షించాలి

**..కేవీపీస్ జిల్లా అధ్యక్షులు....కొండేటి శ్రీను.........**



నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,మార్చి25(విజన్ ఆంధ్ర); దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా ఉండదని తాజాగా వెలువడిన సుప్రీంకోర్టు తీర్పును పునఃసమీక్షించాలని కేవిపిఎస్ జిల్లా జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం నిడమానూరు మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి.శ్రీను ఆయన మాట్లాడుతూ ఈ తీర్పు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని ఆయన అన్నారు. ముఖ్యంగా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 మరియు ఆర్టికల్ 25లను ఈ తీర్పు ఉల్లంఘిస్తున్నదని పేర్కొన్నారు. ఆర్టికల్ 15 ప్రకారం మతం,కులం ఆధారంగా వివక్ష చూపరాదని, ఆర్టికల్ 25 ప్రతి పౌరుడికి తనకు నచ్చిన మతాన్ని అనుసరించే స్వేచ్ఛను హామీ ఇస్తుందని తెలిపారు. మత మార్పిడి చేసుకున్న కారణంగా వ్యక్తికి లభించే సామాజిక రక్షణలను తొలగించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. మత స్వేచ్ఛ ఆధ్యాత్మిక అంశమైతే, కులం ఒక సామాజిక సమస్య అని, ఈ రెండింటిని అనుసంధానం చేయడం సరైన పద్ధతి కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ తీర్పుపై పునర్విచారణ కోరుతూ సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అణగారిన వర్గాల హక్కులను కాపాడటం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. క్రైస్తవం, ఇస్లాం లేదా బౌద్ధం మతాలకు మారినప్పటికీ, షెడ్యూల్డ్ కులాలకు చెందిన వ్యక్తులు ఎదుర్కొనే కుల వివక్ష పూర్తిగా తగ్గిపోలేదని ఆయన గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన కారంచేడు, చుండూరు ఘటనలను ఉదాహరణగా చూపుతూ, మత మార్పిడి జరిగినా కుల ఆధారిత హింస కొనసాగుతూనే ఉందన్నారు. ఈ తీర్పు వల్ల క్రైస్తవం లేదా ఇస్లాం మతాలను అనుసరించే లక్షలాది అణగారిన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశముందని చెప్పారు. ముఖ్యంగా ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీస్ చట్టం కింద లభించే రక్షణలు అందకపోవడం వల్ల వారి భద్రతపై ప్రభావం పడే ప్రమాదం ఉందన్నారు. దళిత క్రైస్తవుల సమస్యపై అధ్యయనం చేయడానికి ఏర్పాటు చేసిన జస్టిస్ కె.జి. బాలకృష్ణన్ కమిటీ నివేదిక ఇంకా వెలువడకపోవడం సరికాదని, కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తోందని విమర్శించారు. ఈ తీర్పు మత స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం వంటి రాజ్యాంగ విలువలపై ప్రభావం చూపుతుందని పేర్కొంటూ, అవసరమైతే న్యాయపరంగా సవాలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# తొర్రూర్ మున్సిపల్ బడ్జెట్ ప్రవేశ పెట్టిన చైర్మన్ శ్రావణ్ కుమార్

**- ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ స్నేహ శబరీష్ -పట్టణాలు, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు**
**-పన్నుల వసూళ్లతో పట్టణ అభివృద్ధి పనులకు దోహదపడతాయి**
**-కౌన్సిలర్లు,అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలి**
**-జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్**

తొర్రూర్ మార్చ్ 25(విజన్ ఆంధ్ర) : బుధవారం తొర్రూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ శ్రావణ్ కుమార్ అధ్యక్షతన బడ్జెట్స మావేశం నిర్వహించారు,ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ హాజరై ప్రసంగించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలు పట్టణాలు అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని ముందుకు సాగుతుందని అందులో భాగంగానే గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించి అభివృద్ధికి దోహద పడిందని తెలిపారు. తొర్రూరు మున్సిపల్ పట్టణ పరిధిలోని ప్రతి వార్డును అభివృద్ధి చేయాలని అందుకు ప్రజా ప్రతినిధులుఅధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలన్నారు, వార్డులలో అంతర్గత అభివృద్ధి పనులు సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం, రోడ్డు విస్తరణ పనులు, పట్టణ ప్రకృతి వనాల అభివృద్ధి, చెట్లు నాటడం, పచ్చదనం, పరిశుభ్రత పాటించడం, 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా షెడ్యూలు ప్రకారం కేటాయించిన అభివృద్ధి పనులు నిర్వహించాలని,తమవార్డుపరిధిలోఏంజరుగుతుందనే అంశాలను గమనిస్తూ ఉండాలని యువత చెడు వ్యసనాలకు బారిన పడకుండా గమనిస్తూఉంటూఏదైనాసంఘవిద్రోహకార్యక్రమాలకు పాల్పడితే సంబంధిత పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని తెలిపారు. పట్టణ పరిధిలో అభివృద్ధిపనులునిర్వహించడానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం కౌన్సిల్ సమావేశం ఆవోదం తీసుకొనిపనులనుప్రారంభించాలని, పట్టణంలో ఎప్పటికప్పుడు ఉదయమే శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా తమ యొక్క పన్నులను చెల్లించాలని,తద్వారాపట్టణఅభివృద్ధికితమభాగస్వామ్యంఉంటుందనికలెక్టర్,పేర్కొన్నారు. బడ్జెట్అంచనాలు 2026-27లఆదాయం : 1784.98 లక్షలువ్యయము : 1783.22 లక్షలు ప్రవేశపెట్టి కౌన్సిల్ ఆవోదంతెలిపింది. ఈ కౌన్సిల్ సమావేశంలో వైస్ చైర్మన్,సోమ.రజిని,మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, కౌన్సిలర్ 15 వ వార్డ్. అలివేణి నాగరాజు మరియు మున్సిపల్ కౌన్సిలర్ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వడ్డేపల్లి గ్రామాభివృద్ధే మా లక్ష్యం

## - సర్పంచ్ రాజాగారి రేణుక రాజగౌడ్



సిద్దిపేట జిల్లా, 25 మార్చి 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో కొనసాగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ రాజాగారి రేణుక రాజగౌడ్ బుధవారం నాడు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల నాణ్యతను తనిఖీ చేసి, కాంట్రాక్టర్లకు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రత్యేక సహకారంతో, ఉపాధి హామీ (చీ=+ూ) నిధుల నుండి 10 లక్షల రూపాయల వ్యయంతో ఈ సీసీ రోడ్డు పనులను చేపట్టడం జరుగుతోందని తెలిపారు. గ్రామస్తుల చిరకాల కోరికైన మెరుగైన రవాణా సౌకర్యాలను కల్పించేందుకు ఈ నిధులు ఎంతో దోహదపడతాయని వారు పేర్కొన్నారు. వడ్డేపల్లి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే మా ప్రధాన లక్ష్యం. ఎంపీ సహకారంతో మరిన్ని నిధులు రాబట్టి, గ్రామంలో మిగిలిపోయిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మర్యాల స్వామి, వార్డు మెంబర్ కరుణాకర్, రవి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం



మల్యాల, మార్చి 25 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): మల్యాల మండలం మద్దుట్ల నూకపల్లి గ్రామంలో లబ్ధిదారులు భూస గంగరాజు, అవుసం పుష్పలత–శ్రీనివాస్‌ల ఇందిరమ్మ ఇళ్లను మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టీ శ్రీనివాస్, ఎంపీడీఓ స్వాతి, ఎంపీవో ఆమని, ఏఈ జ్యనేశ్వర్, హౌసింగ్ ఏఈ లక్ష్మి ప్రసన్న, వెల్మ లక్ష్మారెడ్డి మాజీ ఎంపీపీ పోతని రవి,అరుణ్ రావు,చెట్ పెల్లి నరేష్,, పొన్నాం శ్రీనివాస్ గౌడ్ , భూమన్న మహిపాల్ రావు,శరత్, బండి రవి తదితరులు పాల్గొన్నారు. తమ ఇంటి కల నెరవేర్చిన ఎమ్మెల్యే సత్యంకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ చెవులమాద్ది శ్రీనివాస్ దంపతులు లబ్ధిదారులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలి

## - ఎంఈఓ మేక నాగయ్య



నకిరేకల్ మార్చి 25(విజన్ ఆంధ్ర ):తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని నకిరేకల్ ఎంఈఓ మేకా నాగయ్య తల్లిదండ్రులను కోరారు. ఈరోజు ఉదయం ప్రాథమికోన్నత పాఠశాల చందంపల్లి ఆధ్వర్యంలో 2026 27 విద్యా సంవత్సరానికి గాను ముందస్తు అడ్మిషన్లను, బడిబాట ర్యాలీ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ మాచర్ల చంద్రకళ యాదగిరి తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. గత సంవత్సరం పాఠశాల విద్యార్థులకు విద్యా ప్రమాణాలను పెంచడంతోపాటు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్సు ప్రయోగాలు వంటి అనేక కార్యక్రమాలను పాఠశాలలో విజయవంతంగా నిర్వహించారని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేశామని, విద్యార్థుల ప్రగతిని పరిశీలించి గ్రామంలో ఉన్న బడి ఈడు పిల్లలందరినీ మన ఊరి ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని సూచించారు. గ్రామ సర్పంచ్ మాచర్ల చంద్రకళ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనుకుంట్ల నవీన్ రెడ్డి ఏఏపిసి చైర్మన్ గాధగోని సృజన వార్డు సభ్యులు కలిమెర వెంకటస్వామి, ఆకారపు శైలజ, ఉపాధ్యాయులు వేదాంతం ఆదిత్య, భూపతి అనిత, వెల్మకంటి శ్రీహరి, ఎస్ అమరలింగా చారి, సిహెచ్ వరలక్ష్మి, మహిళా సంఘం నాయకులు చిట్యాల రేణుక, రాజేశ్వరి, గ్రామ పెద్దలు, ఆర్ విజయ్, వంగూరి నరసింహ, జోగయ్య, పాలడుగు పరమేష్, పాలడుగు పరిమళ, మాధగోని కళ్యాణి, శ్రీను తల్లిదండ్రులు మరియు విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ శంకుస్థాపన

## పాల్గొన్న తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి



పెన్ పహాడ్, మార్చి 25(విజన్ ఆంధ్ర) మండల పరిధిలోని మేఘ్యా తండా గ్రామపంచాయతీ అనుబంధ గ్రామం గంగ్లీ తండాలో బుధవారం శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి గ్రామ సర్పంచ్ భూక్య రాజు నాయక్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాల్లో దేవాలయాల నిర్మాణం ఆధ్యాత్మికతను పెంపొందించడమే కాకుండా ప్రజల మధ్య ఐక్యతను పటిష్టం చేస్తుందని కొనియాడారు. అనంతరం ఆయన తన వంతుగా 50 వేల రూపాయల విరాళాన్ని ప్రకటించగా, మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు ఆలయ విగ్రహాలను బహూకరించే దాతగా ముందుకు వచ్చారు. కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించిన సర్పంచ్ భూక్య రాజు నాయక్ రెండున్నర లక్షల రూపాయల భారీ విరాళాన్ని అందజేశారు. అలాగే ఉప సర్పంచ్ మాలోత్ వరలక్ష్మి వెంకన్న ఒక లక్ష రూపాయల విరాళం ప్రకటించారు. ముఖ్యంగా, మాలోత్ సంగ్య – గాంసిల జ్ఞాపకార్థం వారి కుమారులు దేవాలయ నిర్మాణానికి అవసరమైన 5 గుంటల స్థలాన్ని దానం చేసి తమ ఉదారతను చాటుకున్నారు. భక్తుల జయజయధ్వానాల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో ధర్మపురం సర్పంచ్ దొంగరి దివ్య లింగస్వామి,ముద్ధి రెడ్డి రంగారెడ్డి, బెల్లంకొండ శ్రీరాములు, సాగర్, నాగు, శంకర్,వెంకన్న, నాగేశ్వరరావు, బాలు, బద్రి, సైదులు, సుందర్, లింగయ్య, శ్రీను, లింగ,స్థానిక నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా - సర్పంచ్ అనురాధ రమేష్

దౌల్తాబాద్,మార్చ్ 25(విజన్ ఆంధ్ర): గ్రామ అభివృద్ధి లక్ష్యంగా దౌల్తాబాద్ గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి సంబంధించి వివిధ వార్డుల్లో వీధులను సర్పంచ్ ముచ్చుమర్రి అనురాధ రమేష్ పరిశీలించారు.పరిశీలన సమయంలో గ్రామంలోని వాటర్ ట్యాంక్ గేట్ వాల్ మరియు పైపులో గత పది సంవత్సరాలుగా లీకేజీ సమస్య ఉన్నట్టు స్థానికులు సర్పంచ్ దృష్టికి తీసుకు రాగా వెంటనే స్పందించిన సర్పంచ్ పాడైపోయిన గేట్ వాల్ స్థానంలో కొత్త గేట్ వాల్ అమర్చించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాభివృద్దే లక్ష్యంగా దశలవారీగా ప్రతి వీధిలో సిసి రోడ్లు, మురుగు నీటి కాలువలు నిర్మించి గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అది బాలకృష్ణ,వార్డు సభ్యులు ఆల్వాల వంశీ,తూర్పు శ్రీకాంత్,ముక్కెర రేణుక నర్సింలు,పాపగోని ప్రవీణ్ గౌడ్, కేంసారం నాగరాజు,తలారి నవనీత ఏసు, జీర్కపల్లి ఇంద్ర నర్సిలు,జాలిగామ సులోచన శివకుమార్, కర్రోళ్ల రజిత మల్లేశం,జీర్కపల్లి నాగమణి నర్సింలు, విస్లావత్ లక్ష్మీ చందర్ తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బందిపై పనిభారం తగ్గించకపోతే ఏప్రిల్ లో ధర్నా, ఆపై సమ్మె తప్పదు

## - జిల్లా అధ్యక్షులు కాల్వ చక్రధర్ హెచ్చరిక

గజ్వేల్, 25 మార్చి 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ ఆవరణలో "పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్" (3194) (ఐ.ఎన్.టి.యు.సి. ) సిద్దిపేట జిల్లా 2వ కార్యవర్గ సమావేశం బుధవారం ఘనంగా నిర్వహించబడింది. జిల్లా అధ్యక్షులు శ్రీ కాల్వ చక్రధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు.

– అధికారుల ఒత్తిడి – సిబ్బంది మనోవేదన

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కాల్వ చక్రధర్ మాట్లాడుతూ, ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తున్న వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది రాత్రింబవలు విధుల్లో నిమగ్నమై ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజువారీ విధుల్లో 60 శాతం సమయం ఆన్లైన్, ఆఫ్ లైన్ పనులకే సరిపోతోందని, జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది కొరత వల్ల పనిభారం పెరిగి సిబ్బంది శారీరకంగా, మానసికంగా కృంగిపోతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆశా కార్యకర్తలు సమ్మెలో ఉన్న సమయంలో, కుష్టు వ్యాధి గుర్తింపు సర్వే కోసం క్షేత్రస్థాయి సిబ్బందిని ఇంటింటికి వెళ్ళమనడం అసమంజసమని ఆయన మండిపడ్డారు. కుకునూరు పల్లి,



దౌల్తాబాద్, అక్కన్నపేట, కొండపాక పీహెచ్‌సీల్లోని సమస్యలను త్వరలోనే జిల్లా కలెక్టర్ మరియు డీఎంహెచ్ఓ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

– ప్రధాన డిమాండ్లు:

వెంటనే ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి మరియు సిబ్బంది రేషనలైజేషన్ చేపట్టాలి. నాడు ప్రకటించిన పీఆర్సీ ని అమలు చేయాలి మరియు డీఏ బకాయిలను విడుదల చేయాలి. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బందిని క్రమబద్ధీకరించి, వారికి రావాల్సిన 10 నెలల వేతన బకాయిలను వెంటనే చెల్లించాలి. మెడికల్ బిల్లులు, రిటైర్డ్ ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలను తక్షణమే విడుదల చేయాలి. 36 రకాల ఆన్లైన్ యాప్స్, 36 రకాల రిజిస్టర్ల పేరుతో సిబ్బందిని వేధిస్తున్న అధికారుల తీరు మారాలి.

–ఆందోళన బాటలో యూనియన్

న్యాయమైన కోర్కెలు తీర్చని పక్షంలో ఏప్రిల్ నెలలో జిల్లా వ్యాప్త ధర్నాలు నిర్వహిస్తామని, అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే సమ్మె నోటీసు ఇచ్చి వైద్య సేవలను నిలిపివేస్తామని చక్రధర్ హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పాండవుల కుమారస్వామి, కాసుల రవీందర్ రెడ్డి, బి. శ్రీనివాస్, రాష్ట్ర అసోసియేట్ కార్యదర్శి భూంపల్లి రాజు, గౌరవాధ్యక్షులు చెరుకు భాస్కర్, ప్రధాన కార్యదర్శి పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు కాల్వ శోభ, గజ్వేల్ డివిజన్ నాయకులు ఆదిమూలం నారాయణ, దేవసాని వాసుదేవ్, జి. మంగ, మరియు పెద్ద సంఖ్యలో పారామెడికల్ సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

## బోయినపల్లి మార్కెట్‌లో రైతుల ఆవేదన



చేవెళ్ల మార్చి 25 (విజన్ ఆంధ్ర): మార్కెట్‌లో జరుగుతున్న అన్యాయాలకు ముగింపు కావాలని చేవెళ్ల రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ... 2019 అక్టోబర్ 30న బోయినపల్లి డా. బి.ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్‌లో నిరసన తెలిపినప్పుడు కమీషన్ తగ్గింపు, ఇతర రాష్ట్రాల కూరగాయల నియంత్రణ, బార్దానీ బరువు కోతలు నిలిపివేత వంటి డిమాండ్లు ఉంచామని తెలిపారు. ఈ విషయాలపై స్పందించకుండా అధికారులు, కమీషన్ ఏజెంట్లు కలిసి కేసులు పెట్టి ఏడేళ్లుగా కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని ఆరోపించారు. బ్రోకర్ల ద్వారా ఒక్కరోజుకి రూ.300 వరకు వసూళ్లు చేస్తున్నారని చెప్పారు. రైతుల సమయాన్ని వృథా చేస్తూ మార్కెట్‌లో అవకతవకలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలపై త్వరలోనే చర్యలు ప్రకటిస్తామని పేర్కొన్నారు. బుధవారం కోర్టు వాయిదాకు హాజరైన వారిలో చింపుల సత్యనారాయణ రెడ్డి, యాలాల కరుణాకర్ రెడ్డి, సి.మల్లేష్, కె.రాజిరెడ్డి, కె.శ్రీరామ్ రెడ్డి ఉన్నారు.

## కోలూర్‌లో ఉచిత పశువైద్య శిబిరం

తానూర్,మార్చి 25(విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ డి.ఎల్.డిఏ పశు గనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో తానూర్ మండలం కోలూర్ లో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు, పశువులకు గాలికుంటు టీకాలు వేసి, వైద్య పరీక్షలు చేశారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి. మాధవ్ రావు, పశువైద్యాధికారులు డా. బలిక్ అహమ్మద్, డా. సురేష్, డా. రాజేష్, డా. విట్టల్, డా. రవీందర్, డా. గోవర్ధన్, మరియు గోపాలమిత్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పెట్రోల్ డిసిల్ కోసం పెట్రోల్ బంక్ వద్ద భారులు తిరిన జనం



కేశంపేట మార్చి 25 (విజన్ ఆంధ్ర) : మండల కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ లో పెట్రోల్ డిసిల్ కోసం భారులు తిరిన జన సంద్రోహం బుధవారం ఉదయం నుంచే గంటల తరబడి వేచిఉన్న జనం పెట్రోల్ పంపు వద్ద ఉద్రిక్తత నెలకొల్పడంతో ఒక్కసారి ఉలిక్కిపడ్డారు. ఈ నేపథ్యంలో స్థానిక పోలీస్ అధికారులు సమాచారం తేకుసుకొని పోలీస్ అధికారి అశోక్ రెడ్డి ప్రతి వాహనాలను వరుస క్రమంలో సవ్యంగా పంపారు. పోలీస్ అధికారి సహాయం తో సద్దినానిగిన జనం అయన చర్యలవల్ల పెద్ద ప్రమాదం తప్పిందిని స్థానికులు కొనియాడారు.

## అయిజ బాయ్స్ హై స్కూల్ విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపిక

అలంపూర్ మార్చి 25 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలో ఐడిఓసి. కార్యాలయం లో జరిగిన ఐక్యరాజ్య సమితి మోడల్ ప్రతిదుల సమావేశంలో జిల్లాలోని మొత్తం 23 మంది పీఎం స్కూల్స్ 46విద్యార్థులు పాల్గొనగా అయిజ బాయ్స్ హై స్కూల్ విద్యార్థి రవిచంద్ర రాష్ట్రస్థాయి ఐక్యరాజ్యసమితి మోడల్ ప్రజా ప్రతినిధుల సమావేశం కు ఎంపికయ్యారు. మొత్తం జిల్లాలోని 46 మంది విద్యార్థులు పాల్గొన్నారు.రవిచంద్ర కలెక్టర్ చేతుల మీదుగా మెమొంటో సర్టిఫికెట్ అందుకున్నాడు.. రవిచంద్ర ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, సోషల్ ఉపాధ్యాయుడు పాల్వాయి లక్ష్మీనారాయణ,నర్సింలు భాస్కర్,లక్ష్మన్న విద్యార్థికి అభినందనలు తెలిపారు.



# సుక్మాలో విద్యా విప్లవం

- తుపాకీ చప్పుడును మరిపించిన అక్షర నాదం
- మావోయిస్టుల భయం వీడి స్కూల్ బాటలి
- ఇకపై గన్నులు కాదు పెన్నులు
- మూతపడ్డ బడులు ఇకపై
- మోగుతున్న బడి గంటలు

చర్ల, మార్చి 24 (విజన్ ఆంధ్ర): చత్తీస్గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లా ఒకప్పుడు మావోయిజం కోరల్లో చిక్కి, మారణహోమానికి చిరునామాగా మారిన ఛత్తీస్‌గఢ్‌లోని మారుమూల ప్రాంతాలు ఇప్పుడు అక్షర వెలుగులతో మెరిసిపోతున్నాయి, దశాబ్దాల చీకటిని చీల్చుకుంటూ విద్యా వ్యవస్థ మళ్లీ చిగురిస్తోంది. మావోయిస్టు భీభత్సం, సల్వా జుడూమ్ ఉద్యమ సెగలతో మూతపడిన వందలాది పాఠశాలలు నేడు చిన్నారుల కేరింతలతో కళకళలాడుతున్నాయి.

నియ్యద్ నెల్లనార్ కొత్త ఆశల కిరణం

ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నియ్యద్ నెల్లనార్ (మీ మంచి గ్రామం) పథకం ఈ ప్రాంత విద్యా వ్యవస్థకు కొత్త ఊపిరి పోసింది, ప్రభుత్వ గణాంకాల ప్రకారం, మావోయిస్టుల ప్రాబల్యం కారణంగా 2006లో సుమారు 123 పాఠశాలలు మూతపడ్డాయి, అందులో 101 ప్రాథమిక, 21 మాధ్యమిక పాఠశాలలు ఉన్నాయి. పాలకుల నిరంతర కృషి, యంత్రాంగం పట్టుదలతో నేడు ఆ పాఠశాలలన్నీ తిరిగి తెరుచుకున్నాయి, ఒకప్పుడు ప్రమాద ఘంటికలు మోగిన చోట నేడు బడి గంటలు వినిపిస్తున్నాయి. మూతపడిన పాఠశాలల సంఖ్య ఇప్పుడు సున్నాకి చేరుకోవడం విశేషం



పోటా క్యాబిన్‌లతో భవిష్యత్తుకు భరోసా

కేవలం పాఠశాలలను తెరవడమే కాకుండా, మారుమూల అడవి ప్రాంతాల విద్యార్థుల కోసం మౌలిక సదుపాయాలను ప్రభుత్వం భారీగా పెంచింది, ముఖ్యంగా పోటా క్యాబిన్ (నివాస పాఠశాలలు) వ్యవస్థ ఈ విద్యా విప్లవంలో వెన్నెముకగా నిలిచింది. జిల్లాలో 16 పోటా క్యాబిన్లు అందుబాటులో ఉన్నాయి.

సుమారు 6,722 మంది విద్యార్థులు ఈ నివాస పాఠశాలల్లో ఉంటూ విద్యాభ్యాసం చేస్తున్నారు.

చీకటి నుంచి వెలుగు వైపు

మావోయిజం కారణంగా విద్యకు దూరమైన వేలాది మంది గిరిజన బిడ్డలు ఇప్పుడు పెన్ను, పుస్తకం పట్టి తమ భవిష్యత్తును తామే రాసుకుంటున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతి గృహాలు, నివాస పాఠశాలల నెట్‌వర్క్ మారుమూల గ్రామాల్లోని ప్రతి బిడ్డకు చదువును చేరువ చేస్తోంది, భయం నీడలో బతికిన ఈ ప్రాంతం, నేడు విద్యా కాంతులతో అభివృద్ధి బాటలో పయనిస్తోంది.

తుపాకీ గొట్టం ద్వారా కాకుండా, అక్షరం ద్వారానే మార్పు సాధ్యమని సుక్మా నిరూపిస్తోంది.

# కార్మికుడిపై అన్యాయం...

- రవి ఎంట్రీతో యాజమాన్యం యూటర్న్
- 32 వేల వేతనం వెంటనే చెల్లింపు
- బీఆర్‌టీయూ పోరాటం ఫలితం

కుత్బుల్లాపూర్, మార్చి 25 (విజన్ ఆంధ్ర): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గోపన్నపల్లి తండా ఇండస్ట్రియల్ ప్రాంతంలో సెక్యూరిటీ వర్కర్‌గా పనిచేస్తున్న అజిత్ కుమార్ సింగ్‌కు జరిగిన అన్యాయం బీఆర్‌టీయూ జోక్యంతో పరిష్కారమైంది. రెడీమిక్స్ కంపెనీలో పనిచేస్తున్న అజిత్ కుమార్ సింగ్‌ను ఎటువంటి స్పష్టమైన కారణం లేకుండా విధుల నుంచి తొలగించడంతో పాటు, సెప్టెంబర్, అక్టోబర్ నెలలకు సంబంధించిన ?32,000 వేతనాన్ని కంపెనీ చెల్లించకుండా నిర్లక్ష్యం చేసింది. పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో బాధితుడు కార్మిక నాయకులను ఆశ్రయించాడు. ఈ నేపథ్యంలో బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి వెంటనే స్పందించి, సంబంధిత కంపెనీ యాజమాన్యంతో చర్చలు జరిపారు. ఆయన జోక్యంతో చివరకు కంపెనీ యాజమాన్యం బకాయి వేతనాన్ని పూర్తిగా చెల్లించింది. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ, కార్మికులకు అన్యాయం జరిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని స్పష్టం చేశారు. న్యాయం జరిగిన అజిత్ కుమార్ సింగ్, తనకు సహాయం చేసిన రవికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మార్క్ ఫెడ్ మేనేజర్...

బోధన్, మార్చి25 (విజన్ ఆంధ్ర) బోధన్ మండలంలోని మావంది ఖుర్ద్, కల్దుర్కి, సాలూర మండల కేంద్రంలోని శనగ కొనుగోలు కేంద్రాలను మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ డి.మహేష్ కుమార్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. కొనుగోలు తీరును పరిశీలించి, కేంద్రాల వద్ద ఉన్న రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా తొందరగా కొనుగోలు చేయాలని సూచించారు. ఆయన వెంట మార్క్ ఫెడ్ భాస్కర్, సొసైటీ మాజీ ఉపాధ్యక్షులు మనబాయ్ వేరేభద్రరావు, సీఈఓ దేశముక్ ఉమాకాంత్, రైతులు ఉన్నారు.



## బోయిళ్ళ రాజును పరామర్శించిన టిఆర్ఎస్ నాయకులు

చిలుకూరు మార్చి 25: ( విజన్ ఆంధ్ర) : చిలుకూరు మండల కేంద్రానికి చెందిన బోయిళ్ళ రాజు గత పది రోజుల క్రితం అతను మేళ్లచెరువు ప్రాంతంలో న్యూస్ పేపర్ పంపిణీ చేసి తిరిగి చిలుకూరుకు వస్తుండగా పరికరామస్వామి గుట్ట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రాజు తీవ్రంగా గాయపడి హైదరాబాదులో చికిత్స పొంది ఇంటికి వచ్చారు. విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ నాయకులు బుధవారం రోజు రాజు ఇంటికి వచ్చి అతనిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ నాగయ్య ఉపసర్పంచ్, బెల్లంకొండ సైదులు వార్డు మెంబర్, అంబాల వెంకటి గ్రంథాలయ మాజీ చైర్మన్, సీనియర్ నాయకులు నాశ బోయిన రామయ్య, మాదారపు శ్రీను, సిద్దల పిచ్చయ్యలు ఉన్నారు. అతని ఆరోగ్యం గురించి తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ విషయం కు తెలియపరచి రాజును అనే విధాలుగా ఆదుకుంటామని తెలిపారు

# అయిజ మున్సిపాలిటీ బడ్జెట్ రూ. 10,63.14 కోట్లుకు ఆమోదం

## - జిల్లా అడిషనల్ కలెక్టర్ నర్సింగరావు



అలంపూర్ మార్చి 25 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్ అధ్యక్షతనలో జిల్లా అడిషనల్ కలెక్టర్ నరసింహారావు సమక్షంలో 2026–27 బడ్జెట్ సమావేశం విజయవంతంగా నిర్వహించారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ బడ్జెట్ వివరాలు వెల్లడిస్తూ మొత్తం బడ్జెట్: రూ.1063.14 లక్షలు, పారిశుధ్యం కోసం రూ144.50 లక్షలు,పచ్చదనం (హరితహారం) రూ.91 లక్షలు,పార్కులు, వైకుంఠధామాల అభివృద్ధి రూ.70 లక్షలు,వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి రూ.24.99 లక్షలుగా అయిజ మున్సిపాలిటీ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ కౌన్సిల్ ఏకగ్రీవ నిర్ణయించిందని తెలిపారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ నర్సింగ రావు మాట్లాడుతూ, బడ్జెట్ నిధులను సక్రమంగా వినియోగించి పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ మాట్లాడుతూ, అయిజ మున్సిపాలిటీ, పట్టణ సర్వతోముఖాభివృద్ధికి పాలకవర్గం అంకితభావంతో పనిచేస్తోందని, ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే తమ ప్రాధాన్యతని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అయిజ మున్సిపాలిటీ కమిషనర్ సైదులు, వైస్ చైర్మన్ మాల నర్సింహులు, వార్డ్ కౌన్సిలర్లు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో పెట్రోల్ బంకుల వద్ద హడావిడి..

## - ఇంధన కొరతపై భయాందోళనలు!

## "నో స్టాక్" బోర్డులతో పెరిగిన అనుమానాలు --

## బంకుల వద్ద భారీ క్యూలు, పోలీసుల జోక్యం



కుత్బుల్లాపూర్, మార్చి 25 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పెట్రోల్ బంకుల వద్ద అకస్మాత్తుగా వాహనదారులు బారులు తీరడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇంధన కొరత వస్తుందనే ముందస్తు భయంతో పెద్ద సంఖ్యలో ప్రజలు ఒక్కసారిగా బంకుల వద్దకు చేరుకోవడం వల్ల భారీ క్యూలు ఏర్పడ్డాయి. పలు ప్రాంతాల్లో బైక్‌లు, కార్లు వరుసగా నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు కూడా తీవ్ర అంతరాయం ఏర్పడింది. పరిస్థితిని అదుపులో ఉంచేందుకు బంకు యాజమాన్యాలు పోలీసులను ఆశ్రయించాల్సి వచ్చింది. పోలీసుల సహకారంతోనే ఇంధన సరఫరా నిర్వహణ కొనసాగుతోంది. వందలాది మంది వాహనదారులు గంటల తరబడి క్యూలో నిలబడి ఇంధనం కోసం ఎదురుచూస్తున్నారు. కొంతమంది ముందుగా ఫుల్ ట్యాంక్ చేయించుకోవడంతో, వెనుక ఉన్న వారికి పెట్రోల్ అందకపోవడం వల్ల అక్కడక్కడా పెట్రోల్ బంక్ యాజమాన్యాలతో వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి. ఇక కొన్నిచోట్ల పెట్రోల్ బంకుల వద్ద "నో స్టాక్" బోర్డులు కనిపించడం ప్రజల్లో మరింత ఆందోళన రేకెత్తించింది. అయితే బంకు యాజమాన్యాలు మాత్రం ఇంధన కొరత లేదని, సాధారణ సరఫరానే కొనసాగుతోందని స్పష్టం చేస్తున్నాయి. అయితే, అధికారికంగా ఎలాంటి కొరత లేదని చెప్పినా, కొన్ని బంకుల వద్ద స్టాక్ లేదనే సంకేతాలు రావడం వల్ల ప్రజల్లో అనుమానాలు పెరుగుతున్నాయి. సరఫరాలో తాత్కాలిక అంతరాయమా? లేక వదంతుల ప్రభావమా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రభుత్వం స్పందించాలి:

ఈ పరిణామాల నేపథ్యంలో ప్రజల్లో నెలకొన్న భయాందోళనలను నివారించేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించాలని వాహనదారులు కోరుతున్నారు. ఇంధన సరఫరాపై స్పష్టమైన ప్రకటన చేసి, అవసరమైన చర్యలు తీసుకుంటే పరిస్థితి సాధారణ స్థితికి వచ్చే అవకాశముందని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

విశ్లేషణ:

ఇలాంటి పరిస్థితులు సాధారణంగా వదంతులు లేదా సరఫరా అంతరాయాల కారణంగా ఏర్పడతాయి. కానీ అధికారుల నుంచి సమయానుకూల సమాచారం లేకపోతే ప్రజల్లో భయం మరింత పెరుగుతుంది. అందుకే పారదర్శక సమాచార వ్యవస్థతో పాటు సరఫరా నిరంతరంగా కొనసాగుతుందని ప్రభుత్వం హామీ ఇవ్వడం అత్యవసరం. మొత్తంగా, కుత్బుల్లాపూర్‌లో కనిపిస్తున్న ఈ దృశ్యాలు ప్రజల్లో పెరుగుతున్న అనిశ్చితికి నిదర్శనం. వెంటనే చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారే అవకాశం ఉంది.

# కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి తో పాటు 1500 మంది రాజీనామా

జగిత్యాల ఆర్ సి మార్చి 25 (విజన్ ఆంధ్ర ) : కాంగ్రెస్ కండువా వేసుకొని.. ఇందిరా భవన్ నుండి అభిమానులు, కార్యకర్తలు, నాయకుల నినాదాల మధ్య స్థానిక జంబి హనుమాన్ ఆలయం వరకు కాలినడక వెళ్ళి కొబ్బరికాయ కాయ కొట్టి, పూజలు చేసి, స్థానిక బందారి గార్డెన్ వరకు వాహనంలో తరలి వెళ్లి జీవన్ రెడ్డి తన భాదను కార్యకర్తలతో పంచుకున్నారు . నాలుగు దశాబ్దాల అనుబంధం వదులుకోవలని ఎవరు కోరుకోరు నేను విధి లేని పరిస్థితి లో నిర్ణయం తీసుకున్న.నా ఈ స్థాయికి మిత్రులు, అభిమానులు, నాయకులు కార్యకర్తలు నాకు అండగా నిలిచారు.1984 లో కాంగ్రెసు పార్టీ చేరిన ఎన్నికల్లో గెలవడం ఓడటం సహజం ఉమ్మడి రాష్ట్రంలో జగిత్యాల ఐక్యతకు చిహ్నము. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎవరు ముందుకు రాని పరిస్థితిలో సైతం స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం కాంగ్రెస్ పార్టీ ఐక్యత కు నిదర్శనం.1996 శాసన సభ ఉప ఎన్నికల్లో 1 లక్ష ఓట్లు పోలైతే 54 వేల మెజార్టీ తో గెలుపొందిన.ఉప ఎన్నికల్లో 73 శాతం ఓట్లతో గెలుపొందిన చరిత్ర దేశంలో ఏ రాష్ట్రంలో లేదు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కెసిఆర్ పై 2006, 2008 పార్లిమెంట్ ఉప ఎన్నికల్లో అధిష్టానం ఆదేశాల మేరకు పోటీ చేసిన 2014 ఎన్నికల్లో రాష్ట్రంలో టీఆర్ఎస్ గెలుపొందితే ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఏకైక శాసన సభ్యుడిగా ఎన్నికయ్యాను. ప్రజల పక్షాన ప్రజల గొంతుకగా వినిపించాను.2018 లో ఎమ్మెల్యేగా ఓడినా 2019 ఉమ్మడి నాలుగు జిల్లాల్లో మొదటి ప్రాధాన్యత ఓటుతో ప్రశ్నించే గొంతుకగా ఎమ్మెల్సీగా గెలుపొందిన.శాసన మండలి లో ఏకైక సభ్యుడిగా ఒంటరి పోరాటం చేసిన కాంగ్రెస్ పార్టీ 65 స్థానాలు, ఒకటి సీ పీ ఐ 7 గురు ఎం ఐ ఎం సపోర్ట్ ఉండగా మెజారిటీ ఉండి కూడా బీఆర్ఎస్ పార్టీ పది స్థానాల్లో ఫిరాయింపులు ప్రోత్సహించారు.దశాబ్ద కాలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పై దౌర్జన్యం చేసిన వారిని మళ్ళీ పార్టీలో స్థానం కల్పించారు.స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల హక్కుల ను దోచుకున్నారు. విధి లేని పరిస్థితిలో బీ ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను చేర్చుకున్నాం. ఒక పార్టీ లో ఎమ్మెల్యే గా గెలిచి, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీ ఫారం మీద పోటీ చేయడం దేనికి సంకేతం అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజక వర్గంలో ఓడిపోయింది.ఓటములు సహజం.ఈ వయసులో నాకు బయటకు వెళ్లలని లేదు. సంజయ్ అభివృద్ధి కోసం సీఎం తో కల్సి పనిచేస్తే పార్టీ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవద్దు.పీ సి సి అధ్యక్షుడు మహేష్



కుమార్ గౌడ్ కల్సి ప్రయాణం చేద్దాం అంటారు.20 నెలలుగా నన్ను కించపరుస్తూ.. అడుక్కునే స్థాయికి తీసుకువస్తే ఏం చేయాలి మొన్నటి వరకు ప్రభుత్వం మాత్రమే ఎమ్మెల్యేకు అండగా ఉంది అనుకున్న. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కూడా జత గా మారింది.ఇక మిగిలింది ఏముంది..

వేం నరేంద్ర రెడ్డి ఎవరు

చిన్న రెడ్డినీ తనకు జరిగిన అవమానికి ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచన దిశగా తీసుకువచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ నాది..అడ్డు వేస్తే తొక్కుత అంటున్నారు. ఎంత మంది తొక్కుతారు అని నిలదీశారు.మమ్మల్ని ఏ శక్తి కూడా అడ్డుకోలేదు.కార్యకర్తలను గౌరవించడం తెలుసుకో నాలుగు దశాబ్దాలుగా అండగా నిల్చిన కార్యక్తలు నాకు తోడుగా నిలవాలని కోరుకున్న. దేవుడు అవకాశం ఇస్తే జగిత్యాలను జాతీయ స్థాయిలో గుర్తు వచ్చేలా అభివృద్ధి చేస్తా..రెండేళ్ళ అవమానాలతో గడిచిపోయింది.మిగిలిన రెండేళ్లు పోరాటం చేద్దాం..అని పిలుపునిచ్చారు. మన హక్కుల కోసం.. ధర్మ కోసం పోరాటం చేద్దాం నాకు అండగా నిలువండి. నేను అనుభవించిన మానసిక క్షోభను వ్యక్తం చేసిన.నేను ముఖ్యమంత్రిని కావలనీ కోరుకోలేదు మీ తొక్కుడు భరించలేక.. స్వేచ్ఛ కోరుకుంటున్న మమ్మల్ని బతుకనివ్వండి.. ఇకనైనా కాంగ్రెస్ కార్యకర్తల హక్కుల రక్షిస్తారని కోరుకుంటున్న.నా తోడు నిలిచేందుకు ముందుకు వచ్చే వారందరూ చేయి ఏథాలనీ పిలుపునివ్వగా అభిమానుకు, నాయకులు నినాదాలు చేస్తూ చేయి ఎత్తి మద్దతు తెలిపారు.రాజీనామా పత్రం విడుదల చేసి, కాంగ్రెస్ పార్టీ కండువా తీసేసి, ఆకు పచ్చ కండువా మెడలో కప్పుకున్నారు. కార్యకర్తలు.. అభిమానులు.. నాయకులు మాట్లాడుతూ , జీవన్ రెడ్డి అడుగు జాడల్లో నడుస్తాం.. జీవన్ రెడ్డి వెంటే నడుస్తాం.జగిత్యాల మరో జైత్ర యాత్ర మొదలవుతుంది.జీవన్ రెడ్డి ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిని అవమానించిన తీరు పై నిరసన వ్యక్తం చేస్తూ పార్టీ కి రాజీనామా చేస్తున్నాం.పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పార్టీ కి అండగా నిలుస్తూ, కార్యకర్తలను కాపాడుకుంటూ వచ్చిన జీవన్ రెడ్డికి మద్దతు నిలుస్తాం.. అధికారంలో ఉన్నప్పుడు పార్టీ వీడడం అంటే ఎంత బాధ ఉంటే వేదుతమో తెలుసుకోవాలని అన్నారు.. జీవన్ రెడ్డి వెంట ఉండి సైనికులుగా పోరాటం చేస్తాం.. జగిత్యాల పోరాటాల గడ్డ.. ఎక్కడి నుండి మరో జైత్ర యాత్ర పోరాటం చేస్తాం.

జీవన్ రెడ్డి అడుగు జాడల్లో నడుస్తాం.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కృషి చేసిన జీవన్ రెడ్డిని అవమాన పరుస్తూ, పార్టీ నుండి వెళ్ళిపోయేలా చేసిన వారికి అదే గతి పడుతుంది..40 ఏళ్ల అనుబంధాన్ని తెగ్గొసిన వారికి అదే గతి పడుతుంది.. కాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభం అయింది.

జీవన్ రెడ్డి వెంటే ఉంటాం జీవన్ రెడ్డి ఎక్కడ ఉంటే మేము అక్కడే ఉంటాం. పదవులు కాదు.. ఆత్మ గౌరవమే ముఖ్యం..

జీవన్ రెడ్డి పార్టీని వీడి పోవడం పై కన్నీరు పెట్టుకున్నారు.

కార్యకర్తల కలకల తలుగుతది.

కాంగ్రెస్ పతనం జగిత్యాల నుండే ప్రారంభం అవుతుంది.

కాంగ్రెస్ పార్టీ నీ కుటుంబంగా భావించిన ఓపిక నశించి పార్టీ వీడాల్సి వస్తుంది.

జగిత్యాల జిల్లా మండల అధ్యక్షులు

ఎస్సీ సెల్ అధ్యక్షుడు, ఉప సర్పంచులు, మాజీ ఉప సర్పంచులు, జిల్లా ఫిషరీస్ అధ్యక్షుడు, మండల అధ్యక్షులు, వందలాది మంది కార్యకర్తలు, సర్పంచులు, కౌన్సిలర్లు, బతికేపల్లి సర్పంచ్, మండల మాజీ అధ్యక్షులు, వెల్గటూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి రాజీనామా చేశారు.బీర్పూర్ మాజీ ఎంపీ పీ, యూత్ కాంగ్రెస్ స్టేట్ జెనరల్ సెక్రటరీ పదవితోపాటు, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు.యూత్ కాంగ్రెస్ జగిత్యాల్ అసెంబ్లీ నియోజక వర్గం అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, జగిత్యాల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్ష పదవికి, రాజీనామా. రాష్ట్ర మహిళా కార్యదర్శి రాజీనామా చేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సర్పంచులు, మండల నాయకులు, కార్యకర్తలు తమ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు.

## గురుకుల ప్రవేశ పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ

ముధోల్:25మార్చ్:విజన్ ఆంధ్ర : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గురుకుల ప్రవేశ పరీక్షల్లో మండలం లోని ఎడ్ బిడ్ ఫ్యూచర్ కాన్సెప్ట్ స్కూల్ పాఠశాల విద్యార్థులు ప్రతిభను కనబర్చినట్లు ప్రిన్సిపాల్ బి.ప్రవీణ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల నుండి 47 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 43 మంది విద్యార్థులు మొదటి విడతలో సీట్లను సాధించినట్లు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం పాఠశాల నుండి అత్యధిక సీట్లను సాధించడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. దీంతో ఎంపికైన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.

## గురుకుల పాఠశాలలో సీట్లు సాధించిన విద్యార్థులకు స్వీట్లు పంచిన ప్రధానోపాధ్యాయుడు

గాదిగూడ, మార్చి25(విజన్ ఆంధ్ర): 2026-27 సంవత్సరానికి నిర్వహించిన గురుకుల పాఠశాల 4వ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలు మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా విడుదల అయ్యాయి.ఈ ప్రవేశ పరీక్షలలో ఉమ్మడి గాదిగూడ మండలంలోని రూప్పపూర్ గ్రామ ఎస్సి గూడ మండల పరిషత్ పాఠశాల విద్యార్థులు డోర్లే అక్షర గైక్వాడ్ సృష్టి ,జీవారే దీప మెరుగైన ఫలితాలు సాధించారు.గురుకుల పాఠశాలలో సీట్లు సాధించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగ్నాక్ తుకారం స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతు కష్టపడితేనే ఉన్నత స్థాలకు చేరుకుంటామని ఇప్పటికే కాదు ఎప్పటికి ఇలానే కష్టపడి ఉన్నత స్థానాలకు చేరుకొన్ని పాఠశాల,అమ్మనాన్నల మంచి పేరు తీసుకోరావాలని కోరారు.తమ విద్యార్థులకు గురుకులలో సీట్లు రావడం ఎంతో ఆనందంగా ఉందని ప్రధానోపాధ్యాయులు గ్రామస్తు హార్షం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా లక్ష్మయ్య



ముధోల్:25మార్చ్:విజన్ ఆంధ్ర : ముధోల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గా పీ. లక్ష్మయ్య బుధవారం బాధ్యతలను చేపట్టారు.ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది ఆయన ను స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థుల కు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ కళాశాలలోని విద్యార్థులు అన్ని వసతులతో పాటు విద్యాబోధన మెరుగుగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఏసి ప్రిన్సిపల్ మహమ్మద్ మీరాజ్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ ప్రధాన కార్యదర్శి గా దాడ్ల రవీందర్ రెడ్డి...

తెలిపారు. నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గా నియమించిన టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, సహకరించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాట్ పల్లి నాగేష్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, నిజామాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అంతరెడ్డి రాజిరెడ్డి, నిజామాబాద్ నగర అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, బోధన్ నియోజకవర్గ నాయకులకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## ఎలాంటి పొరపాట్లు లేకుండా ఓటరు జాబితాను నవీకరించాలి

### - తహశీల్దార్ చంద్రశేఖర్ రావు



దౌల్తాబాద్,మార్చ్ 25(విజన్ ఆంధ్ర): మండల పరిధిలోని దోమ్మాట రైతు వేదికలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై బూత్ లెవల్ ఆఫీసర్లకు (బిఎల్ఓలు) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ చంద్రశేఖర్ రావు పాల్గొని అధికారులకు కీలక సూచనలు చేశారు.ఈ శిక్షణలో భాగంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియను సక్రమంగా నిర్వహించడం కొత్త ఓటర్ల నమోదు, మృతుల పేర్ల తొలగింపు, చిరునామా మార్పుల నమోదు వంటి అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. ప్రతి బిఎల్ఓ తమ పరిధిలోని ఓటర్ల వివరాలను ఖచ్చితంగా సేకరించి ఎలాంటి పొరపాట్లు లేకుండా జాబితాను నవీకరించాల్సిన బాధ్యత ఉందని తహశీల్దార్ పేర్కొన్నారు. అలాగే ఈ ప్రక్రియలో పారదర్శకత, సమయపాలన ఎంతో ముఖ్యమని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని సూచించారు. గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నయాబ్ తహశీల్దార్ జహీరోద్దీన్, గిర్ధావర్ నాగరాజు, సీనియర్ అసిస్టెంట్ ప్రభాకర్ ,జూనియర్ అసిస్టెంట్ రాజేశ్వర్,బిఎల్ఓలు పాల్గొన్నారు.

## విద్యారంగ బలోపేతంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

బెల్లంపల్లి మార్చి 25 విజన్ ఆంధ్ర : విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం కాసిపేట మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు తరగతి గదులు, భోజనశాల నిర్మాణ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా రంగాన్ని బలోపేతం చేస్తూ అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సౌకర్యాలను కల్పించి నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్య బోధన అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ క్రమంలో పాఠశాలలో చేపట్టిన అదనపు తరగతి గదులు, భోజనశాల నిర్మాణ పనులు, అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. 8వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాల వివరాలు అడిగి తెలుసుకుని విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటిని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. మండల కేంద్రంలో పారిశుధ్య నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువల వ్యవస్థ, నివాస ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, రహదారులు, మురుగు కాలువలలో ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి శుభ్రంగా ఉంచాలని తెలిపారు. లబ్ధిదారులు తమకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను నిబంధనల ప్రకారం నిర్మించుకోవాలని, ఆ దిశగా అధికారులు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం లంబడితండ (కె) గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామంలోని పల్లె దవాఖానను సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, పారిశుద్ధ్య నిర్వహణ, రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. పెద్దనపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి గ్రామంలో ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు.

## 'విజన్ ఆంధ్ర' అక్షరాయుధానికి దిగొచ్చిన అధికారులు

**జంగంపడిగా స్కూల్ కష్టాలకు మోక్షం!**

**“అక్షరం సాక్షిగా… అన్యాయం” కథనంతో కదిలిన అధికార యంత్రాంగం.**

**క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎంపీడీవో ఏ. జానయ్య.**

**ఐదు తరగతులకు ఒకే గది.. విద్యార్థుల గోసకు త్వరలోనే పరిష్కారం.**



పెన్ పహాడ్, మార్చి 25(విజన్ ఆంధ్ర ): సమాజంలోని అన్యాయాలను ఎండగట్టడంలో పత్రికా రంగం పాత్ర ఎంతటిదో 'విజన్ ఆంధ్ర' మరోసారి చాటిచెప్పింది. మండల పరిధిలోని దోస పహాడ్ గ్రామపంచాయతీ, జంగంపడిగా కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దుస్థితిపై ప్రచురించిన కథనం అధికారుల్లో తీవ్ర చలనం కలిగించింది.

**కథనం సృష్టించిన ప్రకంపనలు:**

ఐదు తరగతుల విద్యార్థులు కేవలం ఒకే ఒక్క గదిలో ఇరుక్కుపోయి చదువుకుంటున్న వైనాన్ని, వారు పడుతున్న అవస్థలను కళ్లకు కట్టినట్లు “అక్షరం సాక్షిగా… అన్యాయం” అనే శీర్షికతో 'విజన్ ఆంధ్ర' సామాజిక బాధ్యతతో వెలుగులోకి తెచ్చింది. ఈ కథనం చూసిన అధికారులు వెంటనే స్పందించి చర్యలకు ఉపక్రమించారు.

**పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో:**

వార్తా కథనం ప్రభావంతో బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ. జానయ్య స్వయంగా జంగంపడిగా కాలనీ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని వసతుల కొరతను, విద్యార్థులు ఒకే గదిలో పడుతున్న ఇబ్బందులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్య తీవ్రతను అడిగి తెలుసుకున్నారు.

**ఉన్నతాధికారుల దృష్టికి సమస్య:**

ఈ సమస్యను తక్షణమే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, కొత్త గదుల నిర్మాణం కోసం నివేదికలు సమర్పిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేలా కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

**విజన్ ఆంధ్రకు నీరాజనాలు:**

ఏళ్ల తరబడి పట్టించుకోని సమస్యను ఒక్క వార్తతో అధికారుల గడప దాటించిన 'విజన్ ఆంధ్ర' పత్రికపై స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. తమ పిల్లల భవిష్యత్తు కోసం అండగా నిలిచిన పత్రికా యంత్రాంగానికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## పేట్ బషీరాబాద్‌లో పెట్రోల్ బంకుల వద్ద కట్టుదిట్టమైన పోలీసు పర్యవేక్షణ

### - స్టాక్ కొరత ప్రభావం లేకుండా ముందస్తు చర్యలు
### -- ప్రశాంతంగా కొనసాగిన పరిస్థితులు, ప్రజల సహకారం కీలకం

పేట్ బషీరాబాద్, మార్చి 25 (విజన్ ఆంధ్ర): పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెట్రోల్ బంకుల వద్ద రద్దీ పెరిగే అవకాశం ఉన్నట్లు గుర్తించిన పోలీసులు, ఎలాంటి చట్టం–వ్యవస్థ సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా చర్యలు చేపట్టారు. ప్రజల్లో గందరగోళం ఏర్పడకుండా అప్రమత్తంగా వ్యవహరిస్తూ పరిస్థితిని నియంత్రణలో ఉంచేందుకు కట్టుదిట్టమైన పర్యవేక్షణ నిర్వహించారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మొత్తం 16 పెట్రోల్ బంకులను ప్రత్యేకంగా పర్యవేక్షించిన పోలీసులు, కొన్ని బంకుల్లో "స్టాక్ లేదు" బోర్డులు ప్రదర్శిస్తున్న విషయాన్ని గుర్తించారు. దీంతో ప్రజల్లో ఆందోళన నెలకొనే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి బంక్ వద్ద తగిన సంఖ్యలో పోలీసు సిబ్బందిని మోహరించారు. రద్దీని సమర్థవంతంగా నియంత్రిస్తూ, ఎవరికి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. పోలీసుల సమన్వయంతో అన్ని ప్రాంతాల్లో పరిస్థితులు పూర్తిగా ప్రశాంతంగా కొనసాగాయి. ఎక్కడా ఎలాంటి ఉద్రిక్తతలు చోటుచేసుకోకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ క్రమంలో స్థానిక ప్రజలు కూడా పోలీసులకు సహకరించడం గమనార్హం. ఈ సందర్భంగా పేట్ బషీరాబాద్ ఎస్‌హెచ్‌ఓ మాట్లాడుతూ, ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ పోలీసుల ప్రాథమిక బాధ్యత అని తెలిపారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అవసరమైతే మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## అవయవ దాన అవగాహన ర్యాలీ

బెల్లంపల్లి, మార్చి 25 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలో అవయవ, నేత్ర, శరీర దానంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు స్థానిక శాసన సభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి నేతృత్వంలోబెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ దావ స్వాతి-రమేష్, పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఈ రోజు గురువారం ఉదయం 6:30 గంటలకు ఈ అవగాహన ర్యాలీ, మున్సిపల్ కార్యాలయం నుండి బజార్ ఏరియాలోని స్థానిక తిలక్ స్టేడియం వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఈ ర్యాలీ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ప్రజా సంఘాలు, వ్యాపార సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా ప్రతినిధులు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

అవయవ దానంపై ఉన్న అపోహలను తొలగించడం, ప్రజల్లో సానుకూల దృక్పథాన్ని పెంపొందించడం, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించేందుకు అవయవ దానం ఎంత ముఖ్యమో తెలియజేయడం

ఈ ర్యాలీ ప్రధాన లక్ష్యం . అలాగే నేత్ర, శరీర దానం వంటి అంశాలపై కూడా ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అవయవ దానానికి ప్రేరేపితులవాలని, ఈ ర్యాలీ ద్వారా సమాజంలో మానవతా భావం పెంపొందుతుందని కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు.

## పుస్తకాలకే పరిమితం కాదు... ఇప్పుడు నైపుణ్యాలే భవిష్యత్తు

### బ్యూటీ వెల్నెస్ ప్రయోగశాల ప్రారంభం -- విద్యార్థులకు ఉపాధి దిశగా కొత్త దారులు



జీడిమెట్ల, మార్చి 25 (విజన్ ఆంధ్ర): ప్రస్తుత కాలంలో విద్య అనది పుస్తకాలకే పరిమితం కాకుండా నైపుణ్యాల ఆధారంగా అభివృద్ధి చెందుతోంది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ పాఠశాలల్లో వృత్తి విద్యకు ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో, జీడిమెట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ మేరకు 2025--26 విద్యా సంవత్సరానికి అనుగుణంగా, తొమ్మిదో తరగతి నుంచి పై తరగతుల విద్యార్థుల కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం వృత్తి విద్యా కోర్సులను ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు బ్యూటీ, వెల్నెస్, హెల్త్ కేర్ కోర్సులు మంజూరు చేయబడగా, బ్యూటీ, వెల్నెస్ కోర్సు కోసం ప్రత్యేకంగా ఆధునిక సౌకర్యాలతో కూడిన ప్రయోగశాలను ఏర్పాటు చేశారు. ఈ ప్రయోగశాలలో మానిక్యూర్ కిట్లు, ఫేషియల్ యంత్రాలు, పెడిక్యూర్ పరికరాలు, మేకప్ కిట్లు వంటి ఆధునిక ఉపకరణాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు ప్రాయోగిక శిక్షణ అందించేందుకు సన్నద్ధం చేశారు. ఈ నైపుణ్య ప్రయోగశాలను ప్రధానోపాధ్యాయులు ఎస్ సుధాకర్ పాఠశాల సిబ్బంది, విద్యార్థుల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతీయ నైపుణ్య అర్హత ప్రమాణాలకు అనుగుణంగా వ్యక్తిగత అలంకరణ, చర్మ సంరక్షణ, కేశాలంకరణ, మేకప్ కళ వంటి విభాగాల్లో విద్యార్థులకు ప్రామాణిక శిక్షణ అందిస్తామని తెలిపారు. ఇన్స్ట్రక్టర్ నీలిమ మాట్లాడుతూ, ప్రాయోగిక నైపుణ్యాలు మరియు పరిశుభ్రత ప్రమాణాలతో విద్యార్థులను ఉపాధి అవకాశాలకు సిద్ధం చేయడమే లక్ష్యమని, ఈ కోర్సుల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని పేర్కొన్నారు. సైన్స్ ఉపాధ్యాయురాలు కళ్యాణి మాట్లాడుతూ, ఈ కోర్సుల ద్వారా పాఠశాలలో చదువుతున్న సుమారు ఆరు వందల మంది విద్యార్థులు అదనపు నైపుణ్యాలను పొందగలరని తెలిపారు. ఈ కోర్సుల ద్వారా విద్యార్థులు ప్రాథమిక చర్మ సంరక్షణ, రోమ నిర్మూలన, చేతి--కాలి అలంకరణ, కేశాలంకరణ, హెయిర్ కట్టింగ్ వంటి నైపుణ్యాలను నేర్చుకుని అసిస్టెంట్ బ్యూటీ థెరపిస్ట్, అసిస్టెంట్ హెయిర్ స్టైలిస్ట్ వంటి ఉద్యోగాల్లో చేరే అవకాశాలు పొందుతారు. అదేవిధంగా కాస్మెటాలజీ, వెల్నెస్‌లో ఉన్నత విద్యను అభ్యసించడం లేదా స్వయం ఉపాధి ద్వారా ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగడం కూడా సాధ్యమవుతుంది. ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు "విద్యార్థులకు ప్రభుత్వం అందించిన గొప్ప అవకాశం"గా అభివర్ణించగా, విద్యార్థులు సైతం ఈ అవకాశంపై ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లో విద్యార్థి నాయకుల ముందస్తు అరెస్టులు

బూర్గంపాడు మండల ప్రతినిధి మార్చి 25( విజన్ ఆంధ్ర ) పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్స్ విడుదల చేయాలని బడ్జెట్ ను సవరించి విద్యారంగానికి 30% నిధులను కేటాయించాలని పలు విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రేపు తలపెట్టిన అసెంబ్లీ ముట్టడి సందర్భంగా అసెంబ్లీ ముట్టడికి హైదరాబాద్ వెళ్లకుండా ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు సందీప్ ను బూర్గంపహాడ్ పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు.



## పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక సమావేశం

ముధోల్:25మార్చ్:విజన్ ఆంధ్ర. మండల కేంద్రంలోని మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు పలు అభివృద్ధి పనుల పైన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ... వచ్చే వేసవి కాల దృశ్య గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. నర్సరీ లో మొక్కల పెంపకంపై దృష్టి సారించాలని సూచించారు. నూతనంగా మంజూరైన వివో బిల్డింగ్స్, అంగన్వాడి కేంద్రాలు, పాఠశాల ప్రహరీ గోడల పనులు తదితర వాటిపై సమావేశంలో చర్చించారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ అశోక్, హౌసింగ్ ఎ ఈ మనోజ్, ఏపీవో శిరీష, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు ముఖ్యమంత్రి నిధి ఒక వరం లాంటిది...

### - సీఎంఆర్ చెక్కులు అందజేసిన టిజిఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి...



విజన్ ఆంధ్ర :సదాశివపేట: పేద ప్రజలకు ముఖ్యమంత్రి నీది సహకారం ఒక వరం లాంటిదని టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నా బుధవారం మండలంలోని నిజాంపూర్ గ్రామానికి చెందిన ఐదు మంది బాధితులు ప్రవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందిన పేద కుటుంబాలకు రెండు లక్షలు రెండు లక్షల సిఎంఆర్ చెక్కులను గ్రామ సర్పంచ్ జుర్రిగల తులసి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్మల జగ్గారెడ్డి బాధిత కుటుంబాలకు అందజేశారుఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన పేద ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పెద్దలు చర్యల ఆంజనేయులు.ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు. మండల పార్టీ అధ్యక్షుడు సిద్దన్న. మాజీ సర్పంచ్లు శ్రీనివాస్ రెడ్డి శ్యామల గోపాల్. మార్కెట్కమిటీ డైరెక్టర్ శైలేందర్ రెడ్డి. సత్యనారాయణ. మహేష్. లబ్ధిదారులు భూతపిల్లి మానేయ ముక్క గొల్ల శోభ మంగళ్ శ్రీనివాస్. బ్యాగరీ పుష్పమ్మ . పట్లోళ్లవిష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిజిపిని కలిసిన జహీరాబాద్ : ఎమ్మెల్యే

జహీరాబాద్ మార్చ్ 25 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర డిజిపిని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం హైదరాబాద్‌లోని డిజిపి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర డిజిపి బి. శివధర్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర భద్రతా పరిస్థితులు, జహీరాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన కొన్ని అంశాలపై ఎమ్మెల్యే చర్చించినట్లు సమాచారం. మర్యాదపూర్వక భేటీ సందర్భంగా పరస్పర అభివాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు వున్నారు.

## బాల్కొండ నియోజక వర్గంలో పెట్రోల్, డీజిల్,ఎల్.పి.జి కొరత లేదు

బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్.సి) మార్చ్ 25:- బాల్కొండ నియోజక వర్గంలో పెట్రోల్, డీజిల్, ఎల్.పి.జి కొరత లేదని ప్రజలు ఆందోళన చెంద వద్దని ఉన్నత అధికారులు స్పష్టం చేసారు.రానున్న మూడు నెలలకు సరిపడా నిల్వలు ఉన్నాయని కొందరు చేస్తూన్న వదంతులతో ఏ ఒక్కరూ అయోమయంలో పడొద్దని అయితే అదే సమయంలో షికార్లు చేస్తున్న పుకార్లను నమ్మి వినియోగదారులు కంటైనర్లలో, డబ్బాలలో పెట్రోల్, డీజిల్ ని తీసుకెళ్లడం పూర్తిగా చట్ట వ్యతి రేకమైన చర్య అని అంతకు మించి ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు.

ఎల్.పి.జి విషయంలో

ఎల్.పి.జి విషయంలో ఎటు వంటి కొరత లేదని, కాకపోతే కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో కొంతమేర సమస్య ఉన్నట్లు గుర్తించమన్నారు. ఇదే సంద ర్భంలో అక్రమంగా వినియోగి స్తున్న 2,952 కమర్షియల్ సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు. పెట్రోల్,డీజిల్ గృహ వినియోగదారులకు అవసరమైన ఎల్.పి.జి సమృద్ధిగా అందుబాటులో ఉందని, ,ప్రజ లేవరు అయోమ యానికి గురి కావొద్దని, వదంతు లను ఎట్టిపరిస్థితుల్లోనూ నమ్మొ ద్దని అధికారులు విజ్ఞప్తి చేసారు.

## హిందూ ఉత్సవ కమిటీ కార్యవర్గం ఎన్నిక



ముధోల్:25మార్చ్:విజన్ ఆంధ్ర : ముధోల్ మండల కేంద్రమైన ముధోల్ హిందూ ఉత్సవ కమిటీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా బుధవారం ఎన్నుకున్నారు. వీడీసీ అధ్యక్షులు వరగంటి విట్టల్, ఉపాధ్యక్షులు పల్లె నాగేష్ ఆధ్వర్యంలో ఎన్నిక శ్రీరామ మందిరం లో జరిగింది. గౌరవాధ్యక్షులుగా రోల్ల రమేష్, అధ్యక్షులుగా బోయిడి వినయ్, ఉపాధ్యక్షులుగా బత్తిన్ శంకర్, ప్రవీణ్,దత్తు, ప్రధాన కార్యదర్శిగా జీవన్, కోశాధికారిగా రోళ్ళ బాలాజీ, జాయింట్ సెక్రెటరీగా కోట్ల మహేష్,గోసుల రాజు,విట్టల్ తో పాటు సలహా దారులు,సభ్యులను ఎన్నుకున్నారు. దీంతో నూతనంగా ఎన్నుకున్న సభ్యులు మాట్లాడుతూ .. హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పండుగలను కలిసిమెలిసి జరుపుకునేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జే.వెంకటేష్,పోతన్న, కపటి పోతన్న,మదన్ మోరే,గడ్డం సుభాష్, లవన్, సంగోల్ల శ్యామ్, దేవోజీ భూమాష్, ప్రకాష్,తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ ఇన్వాల్యూయేషన్ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి – ఏఐటీయూసీ డిమాండ్

బెల్లంపల్లి మార్చి 25 విజన్ ఆంధ్ర : సింగరేణిలో అవసరం లేకుండా మెడికల్ ఇన్వాల్యూయేషన్ చేయడం వల్ల సంస్థపై ఆర్థిక భారం పడిందన్న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క వ్యాఖ్యలను ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ తీవ్రంగా ఖండించారు.

సింగరేణి కార్మికులు ప్రాణాలను పణంగా పెట్టి అండర్‌గ్రౌండ్ గనుల్లో పనిచేస్తూ దేశానికి విద్యుత్ అందిస్తున్నారని, వారి సేవలను తక్కువ చేసి చూపడం తగదని అన్నారు. గనుల్లో పనిచేసే కార్మికుల జీవితం ఎప్పటికప్పుడు ప్రమాదంలోనే ఉంటుందని, వారు డ్యూటీకి వెళ్లి తిరిగి వచ్చేంతవరకు కుటుంబ సభ్యులు ఆందోళనలో ఉంటారని పేర్కొన్నారు.

గనుల్లో ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఏర్పడిన వారసత్వ ఉద్యోగ హక్కును గతంలో నిలిపివేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం ఇన్వాల్యూయేషన్ విధానాన్ని కూడా నిలిపివేయడం కార్మిక కుటుంబాలకు అన్యాయం అని విమర్శించారు.

రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి రావాల్సిన నిధులను విడుదల చేయకపోవడంతో సేఫ్టీ సామగ్రి, నూతన యంత్రాల కొనుగోలు లోపించి ఉత్పత్తి లక్ష్యాలు దెబ్బతింటున్నాయని ఆరోపించారు.

డిప్యూటీ సీఎం చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, సింగరేణికి రావాల్సిన నిధులను విడుదల చేసి సంస్థను ఆదుకోవాలని ఏఐటీయూసీ తరఫున డిమాండ్ చేశారు.

# నిఘా నేత్రాలకు నేతల గంతలు

### - ఫ్లెక్సీ తొలగించడంలో అధికారుల మౌనం

### - ప్రభుత్వ నాయకుల ఒత్తిడికి అధికారులు తలవంచారా?

మందమర్రి,మార్చి 25(విజన్ ఆంధ్ర) : మండల కేంద్రం రామకృష్ణాపూర్ జయశంకర్ చౌరస్తాలో పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం,అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలు ఇప్పుడు రాజకీయ నాయకుల కబంధ హస్తాల్లో చిక్కుకున్నాయి. ఇటీవల విజన్ ఆంధ్ర పత్రికలో నిఘా నేత్రాలకు నేతల గంతలు అనే శీర్షికతో ప్రచురితమైన కథనం పట్టణంలో పెను సంచలనం సృష్టించింది. ఈ వార్త ప్రచురితమై రెండు రోజులు గడుస్తున్నా అటు పోలీస్ యంత్రాంగం, ఇటు మున్సిపల్ అధికారులు ఏమాత్రం స్పందించకపోవడం గమనార్హం.

అసలేం జరుగుతోంది?

వార్త బహిర్గతమై పట్టణంలో చర్చ జరుగుతున్నా అధికారులు మిన్నకుండిపోవడం వెనుక అసలు రహస్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

పోలీస్ శాఖ ఎందుకు మౌనంగా ఉంది? రక్షణ కవచం లాంటి



నిఘా నేత్రాలకు నేతల గంతలు...!

విజన్ ఆంధ్ర

కెమెరాలను నేతలు అడ్డుకుంటుంటే శాంతిభద్రతలు ఎలా కాపాడతారని మేధావులు నిలదీస్తున్నారు.

మున్సిపల్ అధికారులు ఎవరికి భయపడుతున్నారు? ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తున్నా, దుర్వినియోగం చేస్తున్నా కనీస చర్యలు తీసుకోకపోవడం వెనుక రాజకీయ ఒత్తిడి స్పష్టంగా కనిపిస్తోందని విమర్శలు వస్తున్నాయి.

చట్టాన్ని కాపాడాల్సిన అధికారులే అధికార పార్టీ నేతలకు దాసోహం కావడం ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు. విజన్ ఆంధ్ర కథనం కళ్ళు తెరిపించినా, అధికారుల కళ్ళు మాత్రం ఇంకా మూసుకుపోయే ఉన్నాయని పలువురు మేధావులు అభిప్రాయ పడుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారా చూడాల్సిందే!.

## జూదం ఆడుతున్న ముగ్గురు వ్యక్తులు అరెస్టు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 25 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం జిల్లాలగడ్డ గ్రామ శివారులో జూదం ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను స్థానిక పోలీసులు అరెస్ట్ చేసి నగదు, బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ మండలం జిల్లాలగడ్డ గ్రామ శివారులో అక్రమంగా జూదం పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను హుస్నాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు హుస్నాబాద్ పోలీసులు జరిపిన దాడుల్లో నిందితుల నుండి నగదు స్వాధీనం చేయుడం జరిగినదన్నారు.నిందితుల వివరాలు పొన్నబోయిన శ్రీనివాస్ (39),బదనపురం అనిల్ (27), గొర్ల వినోద్(32).

నగదు పదిహేను వేల ముప్పై రూపాయలు,మూడు సెల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. జిల్లలగడ్డ గ్రామ శివారులో కొందరు వ్యక్తులు రహస్యంగా పేకాట ఆడుతున్నారనే సమాచారంతో హుస్నాబాద్ పోలీసులు తనిఖీలు చేపట్టగా ,ఈ క్రమంలో పై ముగ్గురు వ్యక్తులు పట్టుబడగా, వారి వద్ద నుండి నగదుతో పాటు రవాణాకు ఉపయోగించిన ఒక బైక్, మూడు ఫోన్లను పోలీసులు సీజ్ చేశారు. నిందితులపై హుస్నాబాద్ ఎస్ఐ లక్ష్మారెడ్డి కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలియజేశారు.మీ ప్రాంతంలో ఏదైనా అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లయితే, వెంటనే 8712667352 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించగలరని. మీ వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి. నేరాల రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి పోలీసులకు సహకరించాలని ఎస ఐ లక్ష్మారెడ్డి కోరారు.

## మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన ప్రిన్సిపాల్ గా శ్రీలత రెడ్డి

గద్వాల మార్చి 25 (విజన్ ఆంధ్ర) మల్లకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శ్రీలత రెడ్డి పదవి బాధ్యతలుచేపట్టడం జరిగింది. శ్రీలత రెడ్డి గతంలో హైదరాబాదులోని ఎం ఏ ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కెమిస్ట్రీ జూనియర్ లెక్చరర్ గా ఉంటూ ఇటీవల పదోన్నతి పొంది మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్ గా రావడం జరిగింది .

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ

మల్దకల్ జూనియర్ కళాశాలకు రావడం సంతోషంగా ఉందని తెలియజేస్తూ తిమ్మప్ప స్వామి దీవెనలతో,ప్రభుత్వ సహకారం, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం, అధ్యాపకుల సహకారంతో ఈ కళాశాల అభివృద్ధికి శాయశక్తుల ప్రయత్నిస్తానని తెలియజేశారు.కావున విద్యార్థులు, తల్లిదండ్రులు కూడా కళాశాల అభివృద్ధి కొరకు సహకారం అందించాలని కోరడం జరిగింది .

నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ని దర్శించుకుని ఆశీస్సులు పొందడం జరిగింది ఈ సందర్భం గా వారికి ఆలయ చైర్మన్ ప్రహ్లాద రావు శేష వస్త్రంతో సత్కరించారు. వారికి కళాశాల పూర్వపు ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కృష్ణ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి హృదయరాజు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.



## గ్రామ సమస్యలను పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటాం

### - సర్పంచ్ గజ్వేల్ దుర్గేశ్

దౌల్తాబాద్,మార్చ్ 25(విజన్ ఆంధ్ర): మండల పరిధిలోని దీపాయంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో బుధవారం సాధారణ గ్రామ సభ సమావేశం గ్రామ సర్పంచ్ గజ్వేల్ దుర్గేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్య అంశాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామంలో చేపట్టవలసిన అభివృద్ధి పనులు, మరమ్మతులు, తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, విద్యుత్ సమస్యలు, పర్యావరణ పరిశుభ్రత వంటి అంశాలను గ్రామస్థులు ప్రస్తావించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దుర్గేశ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అలాగే ప్రభుత్వ పథకాల అమలు, గ్రామంలో పెండింగ్‌లో ఉన్న పనుల పూర్తి, భవిష్యత్తులో చేపట్టాల్సిన ప్రాధాన్య పనులపై సభలో తీర్మానాలు చేశారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, అందరూ కలిసికట్టుగా పనిచేస్తే గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దవచ్చని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మన్యారి శ్రీశైలం,పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ తోపాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
ఉమ్మడి వరంగల్ జిల్లా
గురువారం, మార్చి 26 - 2026







# ఫుల్ స్టాక్..

-వదంతులు నమ్మొద్దు

- బంకుల వద్ద క్యూ కట్టొద్దు..

- డీలర్స్ అసోసియేషన్ క్లారిటీ

-పెట్రోల్‌కు లోటు లేదు..

రాష్ట్రంలో రెండు నెలలకు సరిపోను నిల్వలు



2లో

పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి ..

# యోజనను సద్వినియోగం చేసుకోవాలి

-కలెక్టర్ సత్యశారద

- కలెక్టరేట్ వద్ద ప్రచార రథాన్ని ప్రారంభించిన కల్టెర్

2లో



రూ.1040 కోట్లతో ..

# బల్దియా బడ్జెట్ ఆమోదం..

- మేయర్ గుండు సుధారాణి

2లో



# ఫుల్ స్టాక్..



**వరంగల్ జిల్లా ప్రతినిధి.మార్చి 25(విజన్ ఆంధ్ర):** రాష్ట్రంలో ఇంధన నిల్వలు అయిపోయాయని, బంకులన్నీ మూతపడనున్నాయనే వార్త సోషల్ మీడియాలో దావాన లంలా వ్యాపించడంతో మంగళవారం సాయంత్రం కల కలం రేపాయి. దీంతో వాహనదారులు ఒక్కసారిగా బంకుల వద్దకు పోటెత్తారు. చిన్న చిన్న బంకుల్లోకి సైతం వందలాది మంది దూసుకురావడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ క్రమంలో కొందరు వాహనదారులు బంక్ సిబ్బందితో వాగ్వాదానికి దిగడమే కాకుండా బెదిరింపులకు పాల్పడ్డారు. పరిస్థితి చేయి దాటిపోవడంతో చేసేదేమీ లేక బంక్ యాజమాన్యాలు మూసివేశాయి. కొన్ని చోట్ల ఇంధన ట్యాంకర్లు సకాలంలో రాకపోవడం కూడా ఈ ఆందోళనను. మరింత పెంచి ఇంధన కొరత ఉందనే తప్పుడు సంకేతా లను ప్రజల్లోకి తీసుకెళ్లింది. హైదరాబాద్లోని ప్రధాన కూడళ్లలో ఉన్న పెట్రోల్ బంకుల వద్ద పరిస్థితి అత్యంత దారుణంగా తయారైంది. వరంగల్ మహా నగరంలోనూ కొన్ని బంకుల వద్ద కూడా ఇదే పరిస్థితి. ఆఫీసుల నుంచి ఇంటికి వెళ్లేవారు సైతం గంటల తరబడి క్యూలో నిలబడ టంతో ప్రధాన రహదారులన్నీ ట్రాఫిక్ జామ్లతో స్తంభించి పోయాయి. వాహనదారుల మధ్య వాగ్వాదాలు పెరిగి కొట్టుకునే వరకు వెళ్లడంతో పోలీసులు రంగంలోకి దిగాల్సి వచ్చింది. పరిస్థితిని అదుపు చేయడానికి అనేక బంకుల వ ద్ద పోలీస్ ప్రొటెక్షన్ ఏర్పాటు చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తం గా సుమారు 500 బంక్ లు ఉండగా, మెజార్టీ బంకుల వద్ద వాహనాలు బారులు తీరాయి. ఉమ్మడి జిల్లాలో రోజుకు సుమారు 5 లక్షల లీటర్ల ఇంధనం (పెట్రోల్, డీజిల్ కలిపి) అమ్మకాలు జరుగుతుండగా, గడిచిన 24 గంటల్లో అమ్మకాలు 25 శాతం పెరగడం గమనార్హం.

### -క్రెడిట్ ఇవ్వకపోవడంతో..



ఉన్నట్టుండి యాజమాన్యాలు బంక్లు మూయడానికి మరో కారణం కూడా ఉంది. గతంలో ఇంధన సరఫరా సంస్థలు యాజమాన్యాలకు క్రెడిట్పై ఇంధనం సరఫరా చేసేవి. ఆ ఇంధనం అమ్మకాలు జరుపుకుంటున్న క్రమంలో యజామా న్యాలు ఐదారు రోజుల తర్వాత క్రెడిట్ చెల్లించేవి. అయితే.. తాజాగా సరఫరా సంస్థలు క్రెడిట్ పద్ధతిని ఎత్తివేశాయి. దీంతో యాజమాన్యాలు అప్పటికప్పుడు అడ్వాన్స్ చెల్లించి, ఇందనం తెప్పించుకోలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో కొన్నిచోట్ల బంక్లు మూతపడ్డాయి.

### -అప్పులు చేసి మరీ ఫుల్ ట్యాంకులు

వదంతుల ప్రభావం ఎంతలా ఉందంటే.. చేతిలో డబ్బు లేక పోయినా వాహనదారులు ఆందోళనతో అప్పులు చేసి మరీ

### రష్యా నుంచి దిగుమతి

భారతదేశ ఇంధన అవసరాల కోసం కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. వచ్చే నెల డెలివరీ కోసం రష్యా నుంచి సుమారు 6 కోట్ల బ్యారెళ్ల చమురును భారత రిఫైనరీలు కొనుగోలు చేశాయి. ఫిబ్రవరి నెలతో పోలిస్తే ఈ కొనుగోళ్లు రెట్టింపు కంటే ఎక్కువగా ఉన్నాయి. అమెరికా ఇచ్చిన వెసులుబాటును ఉపయోగించుకుంటూ భారత్ తన నిల్వలను పెంచుకుంది. దీనివల్ల అంతర్జాతీయ మార్కెట్ లో ధరలు పెరిగినా దేశీయంగా ఇంధన లభ్యతకు ఎలాంటి ఇబ్బంది ఉండదు.

పెట్రోల్ పోయించుకుంటున్నారు. డిజిటల్ పేమెంట్స్ సర్వర్లు డౌన్ అవ్వడంతో నగదు కోసం ఏటీఎంల వద్ద కూడా క్యూలైన్లు కనిపించాయి. చాలామంది తమ బైక్ లు, కార్లను ఫుల్ ట్యాంక్ చేయించుకోవడమే కాకుండా ఇం ట్లోని ఇతర వాహనాల కోసం బాటిళ్లలో పెట్రోల్ నింపుకుని తీసుకెళ్లారు. కేవలం ఒక్క రోజులోనే ఇంధన వినియోగం

### -అంతా సజావుగానే : డీలర్స్ అసోసియేషన్

**వదంతులు నమ్మొద్దు..**
**బంకుల వద్ద క్యూకట్టొద్దు..**
**డీలర్స్ అసోసియేషన్స్ క్లారిటీ**
**పెట్రోల్ లోటు లేదు**
**రాష్టంలో రెండు**
**నెలలకు సరపడా నిల్వలు**
**కొన్ని బంక్ బందు కారణముంది !**
**సరఫరా సంస్థలు క్రెడిట్ ఎత్తివేయడంతోనే మూత**
**ఆ వదంతులు నమ్మొద్దని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రకటన**





రాష్ట్రవ్యాప్తంగా ఇంధన సరఫరా సజావుగానే సాగుతోందని తెలంగాణ పెట్రోలియం డీజిల్ అసోసియేషన్ ప్రకటించింది. ఆయిల్ కంపెనీల డిపోల వద్ద సరిపడా నిల్వలు ఉన్నాయని తెలిపింది. అంతర్జాతీయ ఉద్రిక్తతల వల్ల సరఫరా ఆగిపోతుందనేది కేవలం ఊహాగానమేనని కొట్టిపారేసింది. అవసరానికి మించి కొనుగోలు చేయడం వల్లే కృత్రిమ కొరత ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేసింది. బంకులకు ఇంధన సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని డీలర్లు స్పష్టం చేశారు.

సాధారణం కంటే 25 శాతం పెరగడం ఈ పానిక్ బయింగు అద్దం పడుతోంది. పరిస్థితి విషమించడంతో తెలంగాణ ప్రభుత్వం సీరియస్ అయ్యింది. పెట్రోల్ బంకుల వద్ద విధులకు ఆటంకం కలిగించే వారిపై కఠిన చర్యలు. తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. సోషల్ మీడియాపై సైబర్ క్రైమ్ పోలీసులు నిఘా పెట్టారు.

# రూ,1040 కోట్లతో వరంగల్ బల్దియా బడ్జెట్.. ఆమోదం

## మేయర్ గుండు సుధారాణి

**వరంగల్ జిల్లా ప్రతినిధి.మార్చి25(విజన్ ఆంధ్ర)** : వరంగల్ మహా నగర పాలక సంస్థ రానున్న ఆర్థిక సంవత్సరానికి రూ,1040 కోట్ల అంచనాలతో బడ్జెట్ ప్రవేశపెట్టింది. బుధవారం జరిగిన సంస్థ పాలకమండలి సమావేశం బడ్జెట్ ను ఏకగ్రీవంగా ఆమోదించింది. మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన జరిగిన గ్రేటర్ వరంగల్ బడ్జెట్ సమావేశానికి, జిల్లా కలెక్టర్ ఇన్చార్జి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, కార్పొరేటర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా 1040 కోట్ల,58లక్షల,75 వేలతో 2026-27 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ ను పాలకవర్గం ఆమోదించింది.

ఇందులో రూ, 349 కోట్ల 19 లక్షలు సాధారణ పన్నుల ద్వారా, రూ685 కోట్ల 20లక్షలు వివిధ గ్రాంట్ల ద్వారా, రూ620కోట్లు డిపాజిట్లు అడ్వాన్సుల ద్వారా సమకూరుతుందని అంచనా వేశారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ రిజ్వానాషమీమ్ మసూద్ తో పాటు కార్పొరేటర్లు అధికారులు పాల్గొన్నారు.



# పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజనను సద్వినియోగం చేసుకోవాలి

**కలెక్టర్ డాక్టర్ సత్య శారద కలెక్టరేట్ వద్ద ప్రచార వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్**

**వరంగల్ జిల్లా ప్రతినిధి. మార్చి25(విజన్ ఆంధ్ర):** ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం కింద గృహ విద్యుత్ వినియోగదారులు తమ ఇండ్ల రూఫ్‌టాప్‌లపై సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. బుధవారం వరంగల్ కలెక్టరేట్ ప్రాంగణంలో తెలంగాణ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ (౦+=జుణజు) ఆధ్వర్యంలో, జిల్లాలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ప్రచార వాహనాన్ని కలెక్టర్ డాక్టర్ సత్య శారద జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఒక కిలోవాట్ సోలార్ ప్యానెల్‌కు రూ. 30 వేలు, రెండు కిలోవాట్లకు రూ. 60 వేలు, మూడు కిలోవాట్లు మరియు అంతకంటే ఎక్కువ సామర్థ్యం గల ప్లాంట్లకు రూ. 78 వేల వరకు రాయితీ లభిస్తుందని తెలిపారు. గృహ వినియోగదారులు ఈ పథకం ద్వారా తమ విద్యుత్ అవసరాలను తీర్చుకోవడంతో పాటు, మిగిలిన విద్యుత్తును పవర్ గ్రిడ్‌కు అందజేసి అదనపు ఆదాయం పొందవచ్చని వివరించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఈ పథకంపై విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రచార వాహనాన్ని వినియోగిస్తున్నట్లు తెలిపారు. అలాగే మహిళా సమాఖ్యల ద్వారా కూడా ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్నట్లు




పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పీ సీఈవో రాంరెడ్డి, టిజిరెడ్ కో జిల్లా మేనేజర్ రాజేందర్, ఫీల్డ్ ఆఫీసర్ నవీన్ కుమార్ యాదవ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్లకొండ లో వైభవంగా సీతారాముల ఆలయ ప్రథమ వార్షికోత్సవం

**పర్వతగిరి మార్చి 25 ( విజన్ ఆంధ్ర ) :**వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం, వడ్లకొండ గ్రామంలోని వడ్లకొండ గుట్టపై ఉన్న స్వయంభూ రంగనాయకుల స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఇదే గుట్టపై గత సంవత్సరం గ్రామస్తుల సహకారంతో నిర్మించిన సీతారాముల ఆలయానికి బుధవారం ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, వేద మంత్రోచ్చారణల మధ్య కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక సర్పంచ్ డెక్క సునీత కుమారస్వామి, ఆలయ చైర్మన్ అత్తి కుమారస్వామి ఆధ్వర్యంలో వేడుకలు శోభాయమానంగా సాగాయి. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో



భక్తులు, గ్రామ ప్రజలు ఆలయానికి తరలివచ్చి వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోగా, భక్తి భావనతో వేడుకలు ఘనంగా ముగిశాయి.

## మక్కల కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**అఖిల భారత రైతు సమైక్య ఏఐకేఎఫ్ మండల కన్వీనర్ గోనె రామచందర్**

**సంగెం మార్చి 25 ఆంధ్ర :** రైతులు పండించిన మొక్కజొన్నలను కొనేందుకు ప్రభుత్వం మొక్కజొన్న కేంద్రాలను ఏర్పాటు చేయాలని అఖిల భారత రైతు సమైక్య ఏఐకేఎఫ్ మండల కన్వీనర్ గోనె రామచందర్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కుంటపల్లి గ్రామంలో అఖిలాభారత రైతు సమైక్య మండల కమిటీ సమావేశం కామ్రేడ్ రౌతు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల కన్వీనర్ గోనె రామచంద్రం మాట్లాడుతూ ప్రభుత్వం మొక్కజొన్న కొను గోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని ప్రారంభించ కుంటే ఆందోళన చేస్తామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ ఏడాది మొక్కజొన్న సాగు అధికంగా సాగు చేశారని, పంట దిగుబడి వచ్చిన నేటికి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తక్కువ ధరకు ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకుంటున్నారని తెలిపారు. మొక్కల కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండ గన్ని సంచులను కూడా అందుబాటులో ఉంచి ప్రభుత్వ మద్దతు ధర 2400



రూపాయల చొప్పున రైతులకు చెల్లించాలి వ్యవసాయ అధికారులు గతంలో పంటలు నమోదు చేయకపోవడం వలన రైతులు అనేక ఇబ్బందులు పడి ప్రైవేట్ వ్యక్తులను ఆశ్రమించి తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకోవడం జరిగింది. ప్రభుత్వం మద్దతు ధర 2400 రూపాయలు రైతులకు అందలేకపోయినాయి ఇప్పటికైనా వెంటనే వ్యవసాయ అధికారులు రైతులకు ఏ ఇబ్బందులు కలవ కుండా పండిన పంటలను స్వేచ్ఛగా మద్దతు ధర ద్వారా ప్రభుత్వానికి అమ్ముకునే విధంగా రైతులకు సహకరించాలని ఎలాంటి ఆంక్షలు పెట్టకుండా రైతుల యొక్క పంటలను ప్రభుత్వానికి అమ్ముకునే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంల్లో ఎనబత్తుల సాంబయ్య, జక్కా అశోక్, రాగిరి రవి, పాపయ్య, జక్క ఎల్లయ్య, వీరస్వామి, సోమిరెడ్డి రవి, సంపతి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీతిన్ కు పలువురు అభినందనలు



**వరంగల్,మార్చి25(విజన్ ఆంధ్ర):** వరంగల్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన క్రీడా వార్షికోత్సవం సందర్భంగా కొడిపాక శ్రీతిన్ బి టెక్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి షెటిల్ టోర్నమెంటులో లో మిక్స్ డబుల్స్ లో గోల్డ్ మెడల్, కప్, షెటిల్ సింగిల్స్ లో తృతీయ బహుమతి గెలుచుకున్నారు శ్రితిన్ బహుమతులు గెల్చుకున్న సందర్భంగా స్థానిక రంగసాయిపేట వినాయక పరపతి సంఘం అధ్యక్షులు బత్తిని భద్రయ్య ప్రధాన కార్యదర్శి కెడల మల్లేశం కోశాధికారి కోల రాము మిత్ర పరపతి సంఘం అధ్యక్షులు చిగురు కుమారస్వామి ప్రధాన కార్యదర్శి ఏలుగు సాంబేశం వీరభద్ర పరపతి సంఘం అధ్యక్షులు బక్కి వీరసాయి ప్రసాద్ వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు బక్కి రవి, కార్యదర్శి బివి నాగేందర్ జై హనుమాన్ పరపతి సంఘం అధ్యక్షులు పోశాల మల్లికార్జున్ కాకతీయ సేవాసమితి గౌరవ అధ్యక్షులు బిట్ల సుధాకర్ అధ్యక్షులు మండల నరసింహా రాములు లక్ష్మీ గణపతి పరపతి సంఘం అధ్యక్షులు బూర సంతోష్ తదితరులు అభినందనలు తెలిపారు .

## అన్నారం షరీఫ్ లో పాషా(క్యాంటీన్) నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న పర్వతగిరి మాజి జడ్పీటీసీ మేడిశెట్టి రాములు

**పర్వతగిరి, మార్చి 25 ( విజన్ ఆంధ్ర ):** పర్వతగిరి మండలం లోని అన్నారం షరీఫ్ గ్రామంలో పాషా(క్యాంటీన్)యొక్క నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు పాల్గొని దీవించారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ లూనావత్ పంతులు, మాజీ జడ్పీ సభ్యులు మహ్మద్ సర్వర్, నాయకులు గోనె సంపత్, కంటెం ఏకాంతం, కొండావెంకన్న,మాజీ ఉపసర్పంచ్ లు రాపోలు యాకయ్య, మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## జమాల్ పురంలో బోరు పంపులు మరమ్మతు చేయించిన సర్పంచ్ జున్ను కనుకయ్య యాదవ్



**పర్వతగిరి, మార్చి 25 ( విజన్ ఆంధ్ర ):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జమాల్ పురంలో సర్పంచ్ జున్ను కనుకయ్య యాదవ్ బోరు పంపులు లు రిపేర్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, మరియు సిబ్బందితో పాటు మెకా నిక్ చీమల చంద్రయ్య, గ్రామస్తులు పిడుగు లింగయ్య, జిల్ల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ



**వరంగల్ / రాయపర్తి మార్చి25(విజన్ ఆంధ్ర) :** మండలంలోని ఆరేగూడెం గ్రామానికి చెందిన ఆరె కులస్తులు హిందూ ధర్మ రక్షకుడు,స్వరాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.బుధవారం సర్పంచ్ బలకారి యాకయ్య సారథ్యంలో గ్రామంలో ఘనంగా భూమి పూజ నిర్వహించారు.ఈ నేపథ్యంలో ఆరె కుల బాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొని అత్యంత వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ఆరె కుల అధ్యక్షుడు దేవరాజు మాట్లాడుతూ...శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు,ఆయన ఆశయాలు నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.భావి తరాలకు ఆయన కీర్తిని చాటిచెప్పేందుకే ఈ విగ్రహాన్ని ప్రతిష్టిస్తున్నట్లు తెలిపారు.గ్రామంలో శివాజీ విగ్రహ ఏర్పాటుపై స్థానిక యువత,హిందూ ధర్మ అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో వడికిల లక్ష్మయ్య, వీరయ్య,అనిల్,మహేందర్,రవీందర్,రాజేశ్వర్ రావు,పంచా యతీ కార్యదర్శి ఒడ్డెపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకాలకై ఆన్ లైన్ దరఖాస్తు గడువు

**వరంగల్ మార్చి.25(విజన్ ఆంధ్ర) :** జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం లి., మహబూబాబాద్ జిల్లా ద్వారా 2025-26 సం. నకు స్వయం ఉపాధి పథకాలకై ఆన్ లైన్ దరఖాస్తు గడువు తేది 02-04-2026 వరకు పొడిగించనైనదని ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు శ్రీ కె.శ్రీనివాసరావు నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

# బడుగు బలహీనుల పక్షాన కాంగ్రెస్ .. సొంతింటి కల సాకారం వైపు అడుగులు

### -ఇందిరమ్మ ఇళ్లతో పేదల జీవితాల్లో వెలుగు

### -వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**పర్వతగిరి,మార్చి 25 ( విజన్ ఆంధ్ర ):** బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికే కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు స్పష్టం చేశారు. అసెంబ్లీలో మాట్లాడిన ఆయన, కాంగ్రెస్ అంటేనే పేదల పార్టీ అని పేర్కొంటూ, ఇందిరమ్మ రాజ్యంలోనే పేదల సొంతింటి కల నిజమవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆత్మగౌరవంతో జీవించాలంటే సొంత ఇల్లు అవసరమని పేర్కొన్న ఎమ్మెల్యే, ప్రజా ప్రభుత్వంలో పేదలకు ఇండ్లు కల్పించేందుకు పెద్దపీట వేస్తున్నామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో లబ్ధిదారుల కళ్లల్లో కనిపించే ఆనందం తనకు అపారమైన సంతృప్తిని ఇస్తోందని అన్నారు.గృహప్రవేశాల సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రంతో ఇళ్లలోకి ప్రవేశించడం గర్వకారణమని పేర్కొన్న ఆయన, ప్రతి పౌరుడికి కూడు, గూడు, నీడ కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని స్పష్టం చేశారు.వర్ధన్నపేట నియోజకవర్గంలో దళితుల సంఖ్య అధికంగా ఉందని గుర్తుచేసిన ఎమ్మెల్యే, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే స్థోమత లేని వారికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రైవేట్ సంస్థ సహకారంతో 25 ఇళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు.మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లినట్లు వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ జనాభా అధికంగా ఉన్న ప్రాంతాలకు ఎక్కువ ఇళ్లు కేటాయిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని చెప్పారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వర్ధన్నపేట ప్రజల తరఫున ఎమ్మెల్యే నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు.

# హనుమకొండలో ఘనంగా ప్రతాపరుద్ర దేవుడి జయంతి



**వరంగల్ మార్చి25(విజన్ ఆంధ్ర) :** చారిత్రక రుద్రేశ్వరస్వామి వేయిస్తంభాల దేవాలయ కుడా గార్డెన్‌లో దేవర విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో 5వ కాకతీయ రాజైన ప్రతాపరుద్రుని జయంతి ఉత్సవం నిర్వహించారు. జ్యోతిప్రజ్వలన చేసి ప్రతాపరుద్రుని చిత్రపటానికి పూలమాలలువేసి ప్రతాపరుద్రుడిని స్మరించుకున్నారు. విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ కాకతీయులు గొలుసుకట్టు చెరువులు నిర్మించి వెయ్యి సంవత్సరాల క్రితమే రైతులు సుభిక్షంగా ఉండాలని సాగునీరు, తాగునీరుకు అనేకమైన జలాశయాలు నిర్మించారన్నారు.ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ కాకతీయ మూలపురుషుడైన ప్రతాపరుద్రుడు గొప్ప రాజనీతిజ్ఞుడు, ఉత్తరమున గోదావరి నది తీరం వరకు రాజ్యాన్ని విస్తరింపజేశాడని ఆయన వివరించారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి బుద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, సురేందర్, రజాలీ, జక్కుల రవీందర్‌యాదవ్, తాడిశెట్టి విద్యాసాగర్, తోట పవన్, కుమార్‌యాదవ్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, సోమయ్య, వేణుగోపాల్ పాల్గొన్నారు.

# విలీనం చేయకుంటే సమ్మె చేస్తాం..



**నర్సంపేట, మార్చి 25(విజన్ ఆంధ్ర):** ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటినా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయకుంటే సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆర్టీసీ నర్సంపేట డిపో జేఏసీ స్పష్టం చేసింది. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ కొలిశెట్టి రంగయ్య, వైస్ చైర్మన్ గొలనకొండ వేణు, కన్వీనర్ లడె శ్రీకాంత్ లు మాట్లాడుతూ.. ఆర్టీసీ ఏర్పడినప్పటి నుండి ఏ ప్రభుత్వం కూడా ఆర్టీసీ కార్మికులకు టైముకు వేతన సవరణ చేయలేదని, సమస్యలను సత్వరంగా పరిష్కరించ లేదన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం ఎందుకు చేయడం లేదని వారు ప్రశ్నించారు. 90 శాతం పూర్తయిన ఆర్టీసీ ప్రభుత్వ విలీనాన్ని ఒకే ఒక్క కలం సంతకంతో అపాయింటెడ్డేట్ ను ఇవ్వడానికి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు ఆలోచిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి 38 వేల ఆర్టీసీ కార్మికులను కూడా దృష్టిలో పెట్టుకుని అపాయింట్ మెంట్ డేటును వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తెలంగాణ రాష్ట్రంలో సమ్మె చేయవలసి వస్తుందని వారన్నారు. రాష్ట్రంలో ఎన్నో సమస్యలను పరిష్కరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక కష్టాలను ఎందుకు పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడమే కాకుండా, పెండింగ్ లో ఉన్న 2021, 2025 పీఆర్సీలను కూడా ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ప్రకటించాలన్నారు. డ్రైవర్లు, కండక్టర్లకు సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించాలని, యూనియన్లను అనుమతించాలని వారు డిమాండ్ చేశారు. ఆర్టీసీ ప్రభుత్వ విలీనం, యూనియన్ల అనుమతి రెండు ప్రధాన అంశాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి అంటున్న రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 25న హైదరాబాద్ లో జరిగే జేఏసీతో జరిగే చర్చలలో మిగిలిన అంశాలు రెండు పీఆర్సీలను, సంపూర్ణ ఉద్యోగ భద్రత పై కీలక ప్రకటన చేయాలని రంగయ్య, వేణు, శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మహిళ రైలు ఎక్కుతుంటే..ప్రమాదవశాత్తు జారిపడి మహిళ మృతి

**వరంగల్ మార్చి25(విజన్ ఆంధ్ర) :**వరంగల్ రైల్వే స్టేషన్ ప్లాట్ఫార్మ్ నెంబర్/్రా/ఖీ-చీూ 3 ఌ 4 పై ్ఠతీ.చీశీ 12746 మణుగూరు ఎక్స్ప్రెస్ ఎక్కబోతు ప్రమాదవశాత్తు జారిపడి మహిళ మృతి చెందిన ఘటన వరంగల్ రైల్వేస్టేషన్లో చోటు చేసుకుంది. జిఆర్పి సి ఐ పి. సురేందర్ కథనం ప్రకారం బుధవారం ఉదయం ఒక మహిళ మణుగూరు రైలు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తున జారిపడి తీవ్ర గాయాల పాలయింది. ఆన్ డ్యూటీ రైల్వే సిబ్బంది 108 అంబులెన్స్ వారికి సమాచారం ఇవ్వగా వారు వచ్చి మహిళను పరీక్షించగా మృతి చెందినట్లుగా ధ్రువీకరించారు. మృతురాలి వద్ద ఎలాంటి ఆధారాలు, గుర్తింపు పత్రాలు గాని, విలువైన వస్తువులు, నగదు ఌ రైల్వే ప్రయాణపు టికెట్ గాని ఏమీ లేవు. మృతురాలు 5'4cఎత్తు, ఎరుపు రంగు, నల్లటి తల వెంట్రుకలు, బక్కపలచగా ఉండి. రెడ్ అండ్ ఆరెంజ్ కలర్ చీర, రెడ్ కలర్ జాకెట్ ధరించింది. గుర్తుపట్టుటకు వీపుపై పుట్టుమచ్చ కలదు. మృతురాలి మెడలో పసుపు రంగు దారం చేతులకు బ్రౌన్ కలర్ రెండు మట్టి గాజులు కలవు. మృతురాలి వివరాలు తెలియనందున మృత దేహాన్ని వరంగల్ ఎంజీఎం మార్చురీ నందు భద్రపరచడమైనది.



×ూ వరంగల్ ఉత్తర్వుల ప్రకారం ఎస్ రవీందర్ రెడ్డి రైల్వే హెడ్ కానిస్టేబుల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారనీ.. వివరాలు తెలిసినవారు ఈ కింది సెల్ నంబర్ కు 9849749220, 8712658627 సమాచారం అందించవలసిందిగా జిఆర్పిసిఐ కోరారు.

## సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించాలి..

### మొక్కజొన్న క్షేత్రాలను సందర్శించిన ఏఓ

**హసన్ పర్తి ,మార్చి25(విజన్ ఆంధ్ర) :** రైతులు మొక్కజొన్న సేద్యంలో సమగ్ర యజమాన్య పద్ధతిలో భాగంగా సస్య రక్షణ చర్యలు చేపట్టాలని హసన్ పర్తి మండల వ్యవసాయ అధికారి అడ్లూరి అనురాధ సూచించారు.జాతీయ ఆహార భద్రత మిషన్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం సీతంపేట గ్రామంలో మొక్కజొన్న పంటక్షేత్రాలను వ్యవసాయ అధికారితోపాటు సిబ్బంది సందర్శించారు. ఈసందర్భంగా అనురాధ మాట్లాడుతూ మొక్కజొన్నను మూడు సీజన్ లలో సాగు చేయవచ్చునని అన్నారు. తక్కువ పెట్టుబడుతూ అధిక లాభాలు సాధించవచ్చునని పేర్కొన్నారు. రైతులకు వివరించారు..తదుపరి ప్రదర్శనలో భాగంగా రైతులకు నీమ్ ఆయిల్, పీఎస్ బి, ట్రైకోడర్మా,



ఆట్రాజైన్ తదితర పురుగు మందులను అందించారు.ఈకార్యక్రమంలో కమలాపూర్ మండల వ్యవసాయ అధికారి వేణు, హసన్ పర్తి ఏఈఓ ప్రవళిక, రైతులు భగవాన్ రెడ్డి,ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక వాతావరణ వ్యవస్థ ఏర్పాటు చేయాలి

### వాతావరణ మౌలిక సదుపాయాల లోటుపాట్లపై ఆందోళన

### వరంగల్ వాతావరణ పర్యవేక్షణపై నిలదీత

### లోక్‌సభలో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

**వరంగల్,జిల్లా ప్రతినిధి మార్చి25(విజన్ ఆంధ్ర) :** వరంగల్ జిల్లాలో ఆధునిక వాతావరణ పర్యవేక్షణ సదుపాయాల్లో ఉన్న లోటుపాట్లను వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో ప్రస్తావించారు. ఇటీవలి కాలంలో తీవ్ర వాతావరణ మార్పులు పెరుగుతున్న నేపథ్యంలో, జిల్లాలో తగిన స్థాయి వాతావరణ మౌలిక సదుపాయాలు లేకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఈ అంశంపై స్పందించిన భూ విజ్ఞాన శాఖ సహాయ మంత్రి డా. జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, ప్రస్తుతం వరంగల్ జిల్లాలో ఐదు ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లు , వర్షపాతం కొలిచే గేజ్‌లు పనిచేస్తున్నాయని తన వివరణలో తెలిపారు. అయితే, వరంగల్‌లో డాప్లర్ వెదర్ రాడార్ ఏర్పాటు చేయలేదని స్పష్టం చేశారు.



హైదరాబాద్, విశాఖపట్నంలో ఉన్న రాడార్ల ద్వారా వరంగల్ ప్రాంతానికి సేవలు అందుతున్నాయని చెప్పారు. అలాగే, వరంగల్ జిల్లాలో ప్రత్యేకంగా వరద హెచ్చరిక కేంద్రం లేకపోయినా, సమీప జిల్లాల్లో ఉన్న కేంద్రాల ద్వారా పరిస్థితులను పర్యవే క్షిస్తున్నామని కేంద్రమంత్రి డా. జితేంద్ర సింగ్ వివరించారు. దీనిపై వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య స్పందిస్తూ, ఇతర ప్రాంతాలపై ఆధారపడటం వల్ల అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందనలో లోపాలు ఏర్పడే అవకాశం ఉందని ఎత్తి చూపారు. జిల్లా స్థాయిలోనే ఖచ్చితమైన వాతావరణ అంచనాలు, మెరుపు హెచ్చరిక వ్యవస్థలు, క్లైమేట్ రెసిలియెన్స్ మెకానిజంలను బలోపేతం చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్రాన్ని కోరారు. ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న అలర్ట్ వ్యవస్థలు, మిషన్ మౌసమ్ వంటి కార్యక్రమాలు ఉన్నప్పటికీ, వరంగల్ వంటి సున్నిత ప్రాంతాల కోసం ప్రత్యేక పెట్టుబడులు అవసరమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించేందుకు ముందస్తు చర్యలు, సమగ్ర విపత్తు నిర్వహణ వ్యవస్థలను మరింత పటిష్టం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కోరారు.

## సీతారామచంద్రస్వామికి లక్ష తులసీ దళార్చన



**వరంగల్ మార్చి25(విజన్ ఆంధ్ర) :** చారిత్రిక రుద్రేశ్వరస్వామి వేయిస్తంభాల దేవాలయంలో సీతారామచంద్ర స్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలు 7వ రోజు సీతారామచంద్రస్వామి వార్లకు అర్చనాది కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. గుణదాముడుగా అలంకరించి ప్రముఖ కమ్మ సంఘం రాష్ట్ర నాయకుడు చిన్న కోనయ్య-ధనలక్ష్మి దంపతుల సౌజన్యంతో తూర్పుగోదావరి జిల్లా నుంచి తెప్పించిన లక్ష తులసీ దళాలతో లక్ష తులసి నామాలతో లక్ష తులసి దలార్చన నిర్వహించారు. పాయసాన్న నైవేద్యం సమర్పించి నీరాజనం మంత్రపు ష్పాలు అనంతరం యాగశాలలో నవగ్రహ రుద్రహోమ సహిత మహాసుదర్శన హోమం నిర్వర్తించారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి డి.అనిల్ ్కు మార్, ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ, పండితుడు చెరుకుపల్లి శ్రీవాత్సవచార్యులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన ఏఆర్ కానిస్టేబుల్..



**వరంగల్ మార్చి25(విజన్ ఆంధ్ర) :** విధుల నిర్వహణతో పాటు సమాజ సేవలోనూ తాము ముందుంటామని ఓ ఏఆర్ (స్పెషల్ పార్టీ) కానిస్టేబుల్ నిరూపించారు. మండుటెండలో రోడ్డు దాటడానికి ఇబ్బంది పడుతున్న వృద్ధురాలికి సహాయం చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు.బుధవారం కాజీపేట ఫాతిమా జంక్షన్ వద్ద ఎండలో రోడ్డు దాటేందుకు ఓ అవ్వ ఇబ్బంది పడుతుండడంతో అక్కడే విధులు నిర్వహిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ వృద్ధురాలను ను గమనించి వెంటనే అవ్వను రోడ్డు దాటించి, ఎక్కడికి వెళ్లాలని అడిగి ఆటోలో ఎక్కించి పంపించాడు. ఈ హృదయవంతమైన సహాయం చూసిన స్థానికులు కానిస్టేబుల్‌ను అభినందించారు.

## ఆలయంలో రచ్చ రవి సందడి..

**వరంగల్ మార్చి26(విజన్ ఆంధ్ర) :** వరంగల్ నగరంలోని భద్రకాళి ఆలయంలో ప్రముఖ నటుడు రచ్చ రవి సందడి చేశారు. బలగం సినిమాతో ప్రేక్షకుల ప్రశంసలు



అందుకున్న రవి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను వరంగల్ వాసిగా ఉండటం ఎంతో గర్వంగా భావిస్తున్నానని తెలిపారు. భద్రకాళి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ తనకు ఉంటాయని విశ్వాసం వ్యక్తం చేశారు. రచ్చ రవి ఆలయానికి రావడంతో భక్తులు ఆయనతో ఫోటోలు దిగేందుకు ఆసక్తి చూపగా, ఆలయ ప్రాంగణం కొంతసేపు సందడిగా మారింది.